జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | ఆదివారం 15 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 275 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

- వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు
- 'తల్లికి వందనం' నిధులపై చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని లోకేశ్ సవాల్
- గడువు ముగిసినా జగన్ రుజువులు చూపలేదని, క్షమాపణ చెప్పలేదని వెల్లడి
- చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- శరణమా, న్యాయ సమరమా తేల్చుకోవాలని జగన్‌కు సూచన

**అమరావతి**

ఏపీ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై సవాల్ విసిరితే స్పందన కరవైందని, ఇది ఆయన వైఖరికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు. "సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్!" అంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ గారికి అలవాటు. తల్లికి వందనం డబ్బులు నా జేబులోకి వెళ్ళాయి అంటూ చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని ఛాలెంజ్ చేసాను. సమయం ముగిసింది, రుజువు చెయ్యలేదు, క్షమాపణ - మిగతా3లో

# అవినీతిని సహించేది లేదు

- రుజువైతే చర్యలు తప్పవు
- ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... 'జీరో కరెప్షన్ ఏపీ' లక్ష్యం
- 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ**

ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. - మిగతా3లో



## ఇరాన్ గగనతలంపై మాదే ఆధిపత్యం... ఇక తప్పించుకోలేరు

- టెహ్రాన్‌పై గగనతలంలో తమకు ఎదురులేదన్న ఇజ్రాయెల్
- ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేశామని ప్రకటన
- 70కి పైగా ఫైటర్ జెట్లతో ఇరాన్‌పై రెండున్నర గంటలపాటు దాడులు
- అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆపరేషన్
- ఈ దాడులతో ఇరాన్ అణు కార్యక్రమం ఏళ్లపాటు ఆలస్యం: ఐడీఎఫ్
- టెహ్రాన్‌కు ఇకపై రక్షణ లేదన్న ఇజ్రాయెల్ సైన్యం



## ఏపీ సీఎం చంద్రబాబుతో టాలీవుడ్ పెద్దల సమావేశం వాయిదా

- జూన్ 15న సాయంత్రం 4 గంటలకు భేటీ అంటూ ఇటీవల వార్తలు
- ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరగాల్సిన మీటింగ్
- షూటింగ్‌ల వల్ల పలువురు ప్రముఖులు అందుబాటులో లేకపోవడమే కారణం
- ముఖ్యమైన పెద్దలు కూడా హాజరుకాలేని పరిస్థితి


## మంత్రి లోకేశ్‌పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా.



- జగన్ కు మంత్రి సవిత సవాల్
- ఇంట్లో అందరి పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపు
- గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయింపు
- టీడీపీ ప్రభుత్వాలతోనే విద్యకు ప్రాధాన్యం : మంత్రి సవిత


**అమరావతి**

తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కింద అర్హులైన 67,27,164 మంది విద్యార్థులను గుర్తించామన్నారు. వారందరికీ రూ.10,091 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో - మిగతా2లో




## 'దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలమవుతుంది'

- ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరిక
- పౌర నివాసాలపై దాడులు చేసి..వారికి హాని తలపెట్టాలని చూస్తే..ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
- టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం: ఐడీఎఫ్



## జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

- సైప్రస్, కెనడా క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారు
- కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా వెల్లడి
- దాదాపు రెండు దశాబ్దాల తరువాత అక్కడ పర్యటించనున్న మోదీనే



## నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్..

- ప్రమాదానికి ముందు పైలెట్ చివరి మాటలు ఇవే..
- 'విమానంలో పవర్ లేదు. నో థ్రస్ట్.
- థ్రస్ట్ అంటే విమానాన్ని ముందుకు నడిపే శక్తి
- ఇది విమానం ఇంజిన్‌లు లేదా ప్రొపెల్లర్‌ల ద్వారా ఉత్పత్తి అవుతుంది



## చంద్రబాబు, లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలన చూస్తున్నాం
- ఎల్లో మీడియాలో అద్భుతమని పొగిడించుకోవడం, గొప్ప పాలకుడని డప్పు కొట్టించుకోవడం చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారు.

## జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు

# పారిపోయారు

- విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నాం
- స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం
- మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారు
- దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదు
- మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి:**

గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళల ను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు మంత్రి కొలుసు పార్థసారథి. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు - మిగతా2లో



## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

- ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారుల వెల్లడి
- బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ సమాచారం
- ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్

# విమాన ప్రమాదంలో.. ఏమాత్రం చెక్కు చెదరని 'భగవద్గీత'

అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన దుర్ఘటన.. ఎంతో మంది కుటుంబాల్లో తీరని విషాదాలు నింపింది. ప్రమాద సమయంలో 230 ప్రయాణికులతో పాటు ఇద్దరు పైలెట్లు, 10 మంది సిబ్బంది ఉండగా.. ఒకే ఒక్క ప్రయాణికుడు సజీవంగా బయటపడి మృత్యుంజయుడయ్యాడు. విమాన ప్రయాణికులు సజీవ దహనమైపోవటంతో పాటు విమానం కూలిన భవనంలోని వాళ్లు ప్రాణాలు కోల్పోవటం.. దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే.. ఈ దుర్ఘటనలో కన్నీటి కథలు.. ఎన్నో భావోద్వేగ గాథలు వెలుగుచూస్తూ గుండెల్ని మెలిపెడుతున్నాయి. ఇలాంటి సమయంలోనే.. నెట్టింట ఓ వీడియో తెగ వైరల్ అయ్యింది. విమాన ప్రమాదం జరిగిన స్థలంలో భగవద్గీత దొరికిందని.. విమానం మొత్తం కాలిబూడిదైనా ఆ పుస్తకం మాత్రం చెక్కుచెదరకుండా అలాగే ఉంది అంటూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి . అయితే.. ఇంత పెద్ద బ్లాస్ట్ జరిగి మనుషులంతా కాలి సజీవ దహనమైతే.. భగవద్గీత మాత్రం కాలిపోకుండా ఎలా ఉంది అనే కుతూహలం ఒకవైపు వ్యక్తమవుతుంటే.. మరోవైపు, అసలు ఆ భగవద్గీత ఎవరిదీ..? ఫ్లైట్‌లో ఎందుకుంది..? అని ప్రశ్నలు మొదలయ్యాయి. సాగర్ అమీన్ అనే వలంటీర్ విమాన ప్రమాదం గురైన స్థలంలో శిథిలాల తొలగింపు జరుగుతుండగా ఆ భగవద్గీతను కనిపెట్టారు. ఈలోపు.. ఆ గ్రంథం ఎవరనేదానిపై రకరకాల కథనాలు తెర మీదకు వస్తున్నాయి. ఆ భగవద్గీత జయశ్రీ పటేల్(27)కు చెందిందన్నది ఓ ప్రముఖ ఆంగ్ల వెబ్ సైట్ కథన సారాంశం.





అందులోని వివరాల ప్రకారం.. గుజరాత్ ఆరావళి జిల్లా కంభిసర్‌కు చెందిన జయశ్రీ పటేల్ శ్రీకృష్ణుడి పరమ భక్తురాలు. ఎప్పుడూ ఆమె తన వెంట కృష్ణుడి చిన్న విగ్రహం, భగవద్గీతను తీసుకెళ్తుందట. ఈ ఏడాది జనవరిలో ఆమెకు వివాహం అయ్యింది. భర్త లండన్‌లో ఉద్యోగం. దీంతో ఆమె అక్కడికి బయల్దేరింది. అలా వివాహం అయిన మొదటిసారి.. ఆమె ప్రయాణంలోనూ వాటిని తీసుకెళ్లిందని, ప్రమాదంలో మరణించిందని ఆమె కుటుంబ సభ్యులు కన్నీళ్లతో చెప్పినట్లు ఆ ఆంగ్ల మీడియా కథనం ఇచ్చింది. మరోవైపు ఆ భగవద్గీత ఓ ఎయిర్‌హోస్టెస్‌దంటూ మరో కథనం వైరల్ అవుతోంది.

# నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. విమానం కూలిపోక ముందు కాక్‌పిట్‌లో ఏం జరిగింది అనేది మాత్రం ఇంకా పూర్తిగా బయటకు రాలేదు అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. విమానం కూలిపోక ముందు కాక్‌పిట్‌లో ఏం జరిగింది అనేది మాత్రం ఇంకా పూర్తిగా బయటకు రాలేదు అయితే విమానం కూలిపోయే సమయంలో ఏటీసీతో పైలెట్ మాట్లాడిన మాటలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఏటీసీతో ఎయిరిండియా పైలెట్ చివరి సంభాషణ వైరల్ అవుతోంది. 'విమానంలో పవర్ లేదు. నో థ్రస్ట్. గోయింగ్ డౌన్.. మేడే.. మేడే.. మేడే..' అని పైలెట్ సుమత్ ఏటీసీకి చెప్పారు. ఈ సంభాషణ ఏటీసీలో రికార్డు అయింది. థ్రస్ట్ అంటే విమానాన్ని ముందుకు నడిపే శక్తి. ఇది విమానం ఇంజిన్‌లు లేదా ప్రొపెల్లర్‌ల ద్వారా ఉత్పత్తి అవుతుంది. థ్రస్ట్ అనే పదానికి తెలుగులో నెట్టడం అనే అర్థం కూడా ఉంది. దీంతో ఈ విమాన ప్రమాదంలో ఇంజిన్ లేదా ప్రొపెల్లర్‌ల వైఫల్యం కీలక పాత్ర పోషించినట్టు అర్థమవుతోంది. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది. విమానం ఓ మెడికల్ కాలేజ్ మీద పడింది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 274కు చేరింది. ఈ ప్రమాదంపై కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.ద



**మే డే కాల్‌కు శతాబ్ధానికి పైగా చరిత్ర!**

సివిల్ ఏవియేషన్ రంగంలో మేడే అనే పదాన్ని మొదట 1920లో వాడారు. లండన్‌లోని క్రోయ్‌డన్ విమానాశ్రయంలో రేడియో ఆఫీసర్‌గా పనిచేసిన ఫ్రెడరిక్ స్టాన్లీ మాక్‌ఫోర్డ్ ఈ పదాన్ని మొదట ఉపయోగించినట్లు రికార్డుల్లో ఉంది. ఇది ఫ్రెంచ్ పదమైన మైడెర్‌కు సమానార్థకం. ఫ్రెంచ్‌లో మైడెర్ అంటే సహాయం చేయండి (హెల్ప్ మీ) అని అర్థం. 1923 నుంచి అంతర్జాతీయ రేడియో కమ్యూనికేషన్ వాడే పైలట్లు, సముద్రయానం చేసే మెరైన్ సిబ్బంది ఈ మేడే పదాన్ని వాడటం మొదలుపెట్టారు. అధికారికంగా మాత్రం సివిల్ ఏవియేషన్ రంగం 1927 నుంచి ఈ పదాన్ని స్వీకరించింది. అత్యవసర సమయాల్లో మేడేతోపాటు ఎస్ఓఎస్ పదాన్ని కూడా వాడుతుంటారు. కానీ, మేడే పదమే బాగా ప్రాచుర్యంలో ఉంది.

**మేడే కాల్ వస్తే..!**

ఎవరైనా పైలట్ నుంచి ఏటీసీకి మేడే కాల్ వచ్చిందంటే ఆ విమానం కూలిపోయే ప్రమాదంలో ఉందని అర్థం. వెంటనే ఏటీసీ అధికారులు అత్యవసరం కాని సేవలన్నింటినీ నిలిపేసి ఆ విమానాన్ని కాపాడేందుకు ప్రయత్నం మొదలు పెడతారు. సహాయం కోసం మేడే కాల్ ఇచ్చిన పైలట్ తన విమానం ఏ ప్రాంతంలో ఉంది? ఎంత ఎత్తులో ఉంది? ఎలాంటి ప్రమాదంలో ఉంది? విమానంలో ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే విషయాలు కూడా అందించాల్సి ఉంటుంది. దాన్ని బట్టి సహాయ చర్యలు ఎలా చేపట్టాలన్నది ఏటీసీ అధికారులు నిర్ణయిస్తారు. ఈ మేడే సిగ్నల్‌ను సాధారణంగా 121.5 మెగాహెర్ట్జ్, 243 మెగాహెర్ట్జ్‌లో పంపుతుంటారు. ఈ ఫ్రీక్వెన్సీలను ఏటీసీ అధికారులు అనుక్షణం పరిశీలిస్తుంటారు. కాగా, జూన్ 12వ తేదీ మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యేక బృందం దర్యాప్తు జరుపుతోంది.

# అక్రమ వలసదారులు.. వెనక్కి తగ్గిన ట్రంప్?

అమెరికావ్యాప్తంగా అక్రమ వలసదారుల కోసం కొనసాగుతున్న తనిఖీలు.. అరెస్టులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. ఈ విషయంలో కోర్టు పరోక్షంగా ప్రభుత్వ చర్యలకు మద్దతు ప్రకటించింది. అయినప్పటికీ లాస్ ఏంజెల్స్ నిరసనలతోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. అక్రమ వలసదారుల్ని గుర్తించి వెనక్కి పంపించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో బలవంతపు తనిఖీలు, అరెస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిణామంతో లాస్ ఏంజెల్స్‌లో ఉవ్వెత్తున నిరసన జ్వాలలు ఎగసిపడ్డాయి. క్రమంగా అవి మిగతా ప్రాంతాలకు విస్తరించాయి. అయితే తాజాగా.. హోటళ్లు, రెస్టారెంట్‌లు, వ్యవసాయ సంబంధిత పరిశ్రమల్లో సోదాలను ఆపేయాలంటూ ఇమ్మిగ్రేషన్ – కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కి ఆదేశాలు వెళ్లాయి. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ ప్రముఖంగా ప్రచురించగా.. ముగ్గురు ఉన్నత అధికారులు సైతం ధృవీకరించారు. అంతకు ముందు.. ట్రంప్ గురువారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ "వలసదారులు ఎక్కువగా పనిచేస్తున్న ఈ ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా త్వరలోనే ఓ ఉత్తర్వును జారీ చేస్తాను" అన్నారు. ఈ నేపథ్యంలో లాస్‌ఏంజెలెస్ ప్రాంతంలోని వ్యవసాయ పరిశ్రమలు, హోటళ్లు, రెస్టరంట్‌లలో సోదాలు నిలిపివేయాలని ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది. అక్రమ వలసదారులను అరెస్టు చేసేందుకు ఐసీఈ అధికారులు గత శుక్రవారం లాస్‌ఏంజెల్స్‌లోని డౌన్‌టౌన్‌లో సోదాలు ప్రారంభించడంతో





ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. క్రమంగా దేశమంతటా విస్తరిస్తుండడంతో .. లాస్‌ఏంజెల్స్‌లో భారీస్థాయిలో నేషనల్ గార్డ్‌లను మోహరింపునకు ట్రంప్ ఆదేశించారు. దీంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. ఈ నేపథ్యంలో నిరసనకారులను అడ్డుకునేందుకు మరో 2వేల మంది నేషనల్ గార్డులను మోహరించాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ చర్యలను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్‌తోపాటు స్థానిక పోలీసు అధికారులు వ్యతిరేకించారు. గవిన్ దీనిపై ఫెడరల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. అధ్యక్షుడి ఆదేశాలు చెల్లవని న్యాయస్థానం తేల్చిచెప్పింది. అయితే.. ఫెడరల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వును తొమ్మిదో యూఎస్ సర్క్యూట్ కోర్టు ఆఫ్ అప్పీల్స్ తాత్కాలికంగా నిలిపివేసింది. ట్రంప్ నిర్ణయానికి పరోక్షంగా మద్దతు పలికింది. కోర్టు నిర్ణయంతో నేషనల్ గార్డు సిబ్బందికి అడ్డంకి తొలగిపోగా.. నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఆపై ఈ నిర్ణయానికి తాత్కాలిక బ్రేక్ వేస్తూ మళ్లీ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఇరాన్ గగనతలంపై మాదే ఆధిపత్యం...

## ఇక తప్పించుకోలేరు

ఇరాన్‌పై భారీ వైమానిక దాడుల అనంతరం, టెహ్రాన్ గగనతలంపై తమకు పూర్తి స్వేచ్ఛ లభించిందని ఇజ్రాయెల్ శనివారం సంచలన ప్రకటన చేసింది. ఇరాన్ రాజధాని ఇకపై తమ దాడుల నుంచి తప్పించుకోలేదని, ఆ నగరం ఇప్పుడు తమ లక్ష్యాలకు బహిర్గతమైందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) స్పష్టం చేశాయి. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసేలా ఉంది.

**భారీ వైమానిక ఆపరేషన్ వివరాలు**

శుక్రవారం రాత్రి ఇరాన్‌పై ఇజ్రాయెల్ అతిపెద్ద దాడుల్లో ఒకదాన్ని నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో 70కి పైగా యుద్ధ విమానాలు పాల్గొన్నాయని ఐడీఎఫ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ తెలిపారు. రెండున్నర గంటలకు పైగా సాగిన ఈ దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమాన్ని, కీలక సైనిక, క్షిపణి స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వివరించారు. సుమారు 40 ప్రాంతాలపై దాడులు జరిగాయని, వీటిలో ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు, వాటికి సంబంధించిన ఆస్తులు కూడా ఉన్నాయని డెఫ్రిన్ పేర్కొన్నారు. "టెహ్రాన్‌పై మా యుద్ధ విమానాలు, డ్రోన్లు స్వేచ్ఛగా సంచరించాయి. ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థల ముప్పును తొలగించడం వల్లే ఇది సాధ్యమైంది. ఇరాన్ అంతర్భాగంలో ఇజ్రాయెల్ వైమానిక దళం (ఐఏఎఫ్) ఇప్పటివరకు చేపట్టిన అత్యంత లోతైన ఆపరేషన్ ఇదే" అని డెఫ్రిన్ అన్నారు. "టెహ్రాన్ ఇకపై సురక్షితం కాదుబీ ఇజ్రాయెల్ దాడులకు ఆ నగరం పూర్తిగా అందుబాటులోకి వచ్చింది" అని ఆయన నొక్కి చెప్పారు.

**ఇజ్రాయెల్ వ్యూహాత్మక లక్ష్యాలు**

ఈ ఆపరేషన్ విజయవంతమైందని ప్రకటించిన ఐడీఎఫ్, ఇరాన్ సైనిక, అణు సామర్థ్యాలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఈ ప్రణాళికాబద్ధమైన దాడులు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. "నెలల తరబడి సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారమే మేము ముందుకు వెళ్తున్నాం. ఒక్కో ముప్పును దశలవారీగా తొలగిస్తున్నాం. గాజాలో భూతల పోరాటం, ఉత్తర కమాండ్‌తో సమన్వయం నుంచి నేర్చుకున్న పాఠాలను సుదూర ఇరాన్‌లో కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, గతంలో గాజా, లెబనాన్‌లలో చేసినట్లే" అని ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. కేవలం వైమానిక దాడులతోనే ఇరాన్ అణు మౌలిక సదుపాయాలన్నింటినీ దెబ్బతీయలేమని, అందుకే క్షిపణి ఉత్పత్తి కేంద్రాలు, కీలక జాతీయ మౌలిక సదుపాయాలు, పాలనాయంత్రాంగ నాయకత్వం, అణు కేంద్రాలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. "ఈ సమగ్ర దాడుల ద్వారా ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఏళ్లపాటు వెనక్కి నెట్టగలం" అని ధీమా వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేసిన అనంతరం ఈ ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే.

## జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

**దిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. సైప్రస్, కెనడా క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా వెల్లడించింది. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశంలో జూన్ 15–16 తేదీల్లో పర్యటించనున్నారు. ఏపర్యటనలో భాగంగా సైప్రస్ అధ్యక్షుడితో ఆయన చర్చలు జరపనున్నారు. దీనితోపాటు వ్యాపారవేత్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకోవడం, మధ్యధరా ప్రాంతంతో భారత్ సంబంధాల బలోపేతం, యూరోపియన్ యూనియన్‌లతో సంబంధాలను మరింత పటిష్టం చేసే విధంగా ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16–17న కననాస్కిస్‌లో జరగనున్న జీ–7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులో భాగంగా జీ–7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ–7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు. ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

**భోపాల్ :** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## 'దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలమవుతుంది'

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌లోని అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను టెల్‌అవీవ్‌పైకి పంపిన టెహ్రాన్..ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ఇరాన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసాగిస్తే.. టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి..వారికి హాని తలపెట్టాలని చూస్తే..ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం: ఐడీఎఫ్**

ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమదేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడీఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

**ఆపరేషన్ రైజింగ్ లయన్.. ఇరాన్ కీలక అధికారులు మృతి**

అమెరికా, ఫ్రాన్స్, యూకే స్థావరాలపై దాడులు చేస్తాం: ఇరాన్

తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే పశ్చిమాసియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్‌అవీవ్‌కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ గురువారం అర్ధరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్ధరాత్రి టెల్ అవీవ్, జెరూసలెం లక్ష్యంగా ఇరాన్ మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది.

# మంత్రి లోకేశ్ పై ఆరోపణలు నిరూపిస్తే.. రాజీనామా చేస్తా...

-మొదటిపేజీ తరువాయి




జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని మంత్రి సవిత వెల్లడించారు. ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, అయిదుగురుంటే రూ.65 వేలు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణానికి చెందిన అంజనప్ప, ఈశ్వరమ్మ దంపతులకు అయిదురు సంతానం ఉంటే, వారందరికీ కలిపి రూ.65 వేల జమయ్యాయని తెలిపారు. అదే జిల్లా రొద్దం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో నలుగురు విద్యార్థులకు రూ.52 వేలు జమయ్యాంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని చూపారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు జమ కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఫోన్లు చేసి సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు చెబుతున్నారని మంత్రి సవిత తెలిపారు.

**వైసీపీ కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయింపు**

తల్లి ప్రేమకు జగన్ పరిమితి పెడితే, తమ ప్రభుత్వం తల్లి ప్రేమకు హద్దుల్లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. 2019 ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి పథకం అందజేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి, మాటతప్పారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరకు ముగ్గురు పిల్లలున్నా కేవలం ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం కింద రూ.13 వేలు అందజేశారన్నారు. 2022-23లో 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే అమ్మఒడి పథకం కింద వర్తింపజేశారన్నారు. వారందకీ అప్పట్లో రూ.5,540 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో అదనంగా 24,65,199 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింప జేశామన్నారు. గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయించామన్నారు.

**టీడీపీతోనే విద్యకు ప్రాధాన్యం**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని మంత్రి సవిత గుర్తు చేశారు. తల్లికి వందనం పథకంతో పాటు పాఠశాలల ప్రారంభం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కో కిట్టు విలువ రూ.2,279లని, ఆ కిట్టులో పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనిఫారం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు కడుపు నింపడమే కాదు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేస్తున్నారన్నారు. గత వైసీపీ హయాంలో పాఠశాలలు, వసతి గృహాలకు, గోదాముల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉన్న ముతక బియ్యాన్ని సరఫరా చేశారని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం పథకం అమలుచేస్తున్నామన్నారు. 2014-19లోనూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేశామని, జగన్ రెడ్డి ఆ పథకాన్ని నిలిపేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

**లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు మానుకో...**

తల్లికి వందనం పథకం అమలుతో జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందని, దీంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. తల్లికి వందనం పథకంలోని రూ.2 వేలు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లాయని తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో మీరు చేసిన అవినీతిని మంత్రి లోకేశ్ పైకి నెట్టడం సరికాదన్నారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తావా.. అని జగన్ కు మంత్రి సవాల్ విసిరారు. అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు, సానుభూతి పునాదుల మీదే జగన్ రాజకీయ జీవితాన్ని నిర్మించుకుంటున్నాడన్నారు.

**మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్ర**

మహిళలంటే జగన్ కు గౌరవం లేదని, తల్లిని, చెల్లెళ్లను, రాష్ట్రంలో ఆడ బిడ్డలను ఏడిపిస్తున్నాడని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతదేహాల దగ్గరికి వెళ్లి నవ్వుతాడని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్రపన్నాడన్నారు. డీఎస్సీని అడ్డుకోడానికి 24 కేసులు వేశారన్నారు. చివరికి సుప్రీం కోర్టులో కూడా కేసు వేస్తే, దేశ అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని తెలిపారు. ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా జగన్ రెడ్డికి బుద్ధి రాలేదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

# జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు పారిపోయారు



-మొదటిపేజీ తరువాయి

చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ.64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు.

**సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశాం...**

'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించలేదు. గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో పని చేసింది. కూటమి పాలనలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తాం. ఆ రెండు వేల రూపాయలను పాఠశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు చేస్తాం. అశోక్ లేలాండ్, అమర్ రాజా లాంటి సంస్థలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి. గత జగన్ ప్రభుత్వంలో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులకు.. మా ప్రభుత్వంలో వడ్డీలకే వేల కోట్లు చెల్లిస్తున్నాం. పోలవరాన్ని ధ్వంసం చేశారు. అమరావతి రాజధాని అని మూడు రాజధానులని చట్టం చేసిందే వైసీపీ. పోలవరం ప్రాజెక్టు 2027లోగా పూర్తి చేస్తాం. 87 లక్షల మంది ఉంటే 45 లక్షల మందికే ఎందుకు అమ్మవడి ఇచ్చారు' అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు

# సీఎం చంద్రబాబుతో సినీ పెద్దల భేటీ వాయిదా..!

ఏపీలో థియేటర్‌ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి డీటెయిల్ రిపోర్ట్ ఇవ్వాలని సినిమాటోగ్రఫీశాఖ ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు రంగంలోకి దిగి పలు థియేటర్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లను సినీ ప్రముఖులు కలవనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లయినా ఏపీలో అంతంత మాత్రంగానే సినీ ఇండస్ట్రీ ప్రభావం ఉంటుంది. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఉండటంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏమి కోరతారనే అంశంపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. చంద్రబాబు సూచన మేరకు సినీ ప్రముఖులకు మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ చేసి ఆహ్వానం పలికారు. ఈ భేటీకి మొత్తం 35 నుంచి 40 మంది సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశం అనంతరం ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో టాలీవుడ్ పెద్దల సమావేశం వాయిదా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు జరప తలపెట్టిన సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం, ఈ భేటీ జూన్ 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరగాల్సి ఉంది. అయితే, కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, పలువురు సినీ ప్రముఖులు ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో షూటింగ్‌లతో బిజీగా ఉన్నారు. దీనికి తోడు, ఈ సమావేశానికి హాజరుకావాల్సిన మరికొంతమంది ముఖ్యమైన పెద్దలు కూడా అందుబాటులో లేకపోవడంతో, ప్రస్తుతానికి ఈ భేటీని వాయిదా వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. తదుపరి సమావేశ తేదీని త్వరలో ప్రకటించే అవకాశం ఉంది ఈ సమావేశంలో ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను, త్రివిక్రమ్ శ్రీనివాస్, రాజమౌళి, నాగ్ అశ్విన్... నిర్మాతలు అశ్వినీదత్, దిల్ రాజు, అల్లు అరవింద్, డీవీవీ దానయ్య, కేవీ రామారావు... నటులు నందమూరి బాలకృష్ణ, వెంకటేశ్ దగ్గుబాటి, మంచు మనోజ్, సుమన్, ఆర్. నారాయణమూర్తి, నాని తదితరులు పాల్గొంటారని వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సినీ ప్రముఖులకు ఫోన్ చేసి ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది. ఈ భేటీకి సుమారు 35 నుంచి 40 మంది దర్శకులు, నిర్మాతలు, నటీనటులు హాజరయ్యే అవకాశం ఉంది.

# కొమ్మినేనిపై హోంమంత్రి అనిత వ్యాఖ్యలు హేయం: పొన్నవోలు

**తాడేపల్లి:** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావునుద్దేశించి హోంమంత్రి అనిత వ్యాఖ్యలు హేయం అని వైస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ, సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. కొమ్మినేనిపై హోంమంత్రి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుకు నివేదిస్తామని సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. డిబేట్‌లో పార్టిసిపెంట్ మాటలను కొమ్మినేనికి ఎలా ఆపాదిస్తారని సుప్రీంకోర్టు ఈ ప్రభుత్వాన్ని కడిగేసింది. కొమ్మినేని విషయంలో రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగింది కాబట్టే సుప్రీంకోర్టు గట్టి ఆదేశాలు ఇచ్చింది" అని పొన్నవోలు పేర్కొన్నారు. తన విచక్షణాధికారాన్ని వినియోగించి ఆర్టికల్ 32 కింద సుప్రీంకోర్టు కొమ్మినేని విడుదలకు ఆదేశాలు ఇచ్చింది. అయినా సరే కొమ్మినేనిపై ఉద్దేశ పూర్వకంగా విషం కక్కుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఈ ప్రభుత్వం కుట్రను బద్దలు చేశాయి. సుప్రీంకోర్టు ఆదేశాలను తట్టుకోలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. తాము చేసిన ఆరోపణలనే ఈ రాష్ట్రం, దేశమే కాదు, కోర్టులు కూడా నమ్మాలన్న భావనలో ఉన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను శిరసావహించాలన్న విజ్ఞత హోంమంత్రి చూపడంలేదు. ఒక హోంమంత్రికి సుప్రీంకోర్టు ఆదేశాల విలువ తెలియకపోవడం దురదృష్టకరం.

# సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

-మొదటిపేజీ తరువాయి

కోరలేదు. అందుకే మిమ్మల్ని ఫేకు జగన్ అనేది. లీగల్ యాక్షన్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. సమయం లేదు మిత్రమా! శరణమా... న్యాయ సమరమా? తేల్చుకోండి" అంటూ జగన్ కు లోకేశ్ అల్టిమేటమ్ జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు, మిగతా రూ.2 వేలు పాఠశాలలు/కాలేజీల అభివృద్ధి నిధుల నిమిత్తం ఆయా జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయితే, ఈ రూ.2 వేలు మంత్రి నారా లోకేశ్ జేబులోకి పోతున్నాయంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేశ్ సవాల్ విసిరారు.

# చంద్రబాబు, లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

**గుంటూరు:** ఏడాది కూటమి పాలనలో సూపర్ సిక్స్‌ను అమలు చేసేశాం అంటూ నిసిగ్గుగా సీఎం చంద్రబాబు ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులోని క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలన చూస్తున్నామని ఆక్షేపించారు. అయినా ఎల్లో మీడియాలో అద్భుతమని పొగిడించుకోవడం, గొప్ప పాలకుడని డప్పు కొట్టించుకోవడం చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారని గుర్తు చేశారు. చివరకు తల్లికి వందనం పథకంలోనూ ఏకంగా 30 లక్షల మందిని తగ్గించారని అంబటి రాంబాబు గుర్తు చేశారు. ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:

**నిస్సిగ్గుగా ఆత్మస్తుతి:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయింది. ఈ సందర్భంగా చంద్రబాబు పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చారు. జాతీయ మీడియాలో సక్సెస్ స్టోరీలు రాయించారు. హైదరాబాద్ నుంచి ఎల్లో మీడియా ఛానళ్లను పిలిపించుకుని, ప్రత్యేక ఇంటార్వ్యూలు ఇచ్చి భజన చేయించుకున్నారు. ఆ మూడు ఎల్లో మీడియా సంస్థల ప్రతినిధులు చంద్రబాబే సిగ్గుపడే స్థాయిలో ఆయనను ప్రశంసించారు. అద్భుతమైన పొగడ్తలతో డప్పు కొట్టే కార్యక్రమం చేశారు. అంత నిస్సిగ్గుగా చంద్రబాబు ఆత్మస్తుతి కొనసాగింది.

**తల్లికి వందనంలోనూ వంచన:**

సూపర్‌సిక్స్‌లో తల్లికి వందనం పథకాన్ని తొలి ఏడాది ఎగ్గొట్టేశారు. ఈ ఏడాది ఇస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, తాను అధికారంలోకి వస్తే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మా ప్రభుత్వంలో 84 లక్షల మంది పిల్లలకు అమ్మ ఒడి ఇచ్చాం. కానీ, ఈరోజు చంద్రబాబు కేవలం 58 లక్షల మందికే ఇస్తున్నారు. అంటే 30 లక్షల మంది పిల్లలకు ఎగ్గొట్టేశారు. వైఎస్ జగన్ రూ.15 వేలు ఇస్తూ, టాయిలెట్లు, స్కూల్స్ నిర్వహణ కోసం రూ.2 వేలు మినహాయించారు. దాన్ని ఆనాడు నారా లోకేష్ పెద్ద ఎత్తున విమర్శిస్తూ రెండు వేలు లాగేశారు. రూ.13 వేలు మాత్రమే ఇచ్చారని చెప్పరాని భాషలో తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. కానీ, ఇప్పుడు కూడా అవే రూ.13 వేలు ఇచ్చారు. స్కూళ్ల కోసం, విద్యా రంగం కోసం మిగిలిన మొత్తం వ్యయం చేస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అంటే మేం చేస్తే తప్పు, మీరు చేస్తే మాత్రం అది ఒప్పు అవుతుందా? ఇలా ఊరసవెల్లిలా మాట్లాడటానికి నారా లోకేష్‌కు సిగ్గుందా?. తల్లికి వందనంపై ఒకవైపు తండ్రి సీఎం చంద్రబాబు మొత్తం బడ్జెట్ రూ.10,091 కోట్లు అంటుంటే, మరోవైపు ఆయన కొడుకు మంత్రి నారా లోకేష్ మాత్రం రూ.8,745 కోట్లు అని చెబుతున్నారు. మరి ఇలా ఇద్దరు వేర్వేరుగా ఎందుకు తప్పుడు లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు.

**సూపర్ సిక్స్‌కు రూ.81 వేల కోట్లు కావాలి:**

సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలను ఇచ్చి, వాటిని నెరవేరుస్తామని మాట ఇచ్చి, ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారు. తరువాత అన్ని హామీలను గాలికి వదిలేశారు. వాటికి కావాల్సిన నిధులను కూడా కేటాయించలేకపోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేయాలంటే రూ.81 వేల కోట్లు అవసరం. వాటి అమలు లేదు. మరోవైపు ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా రూ.1,58,604 కోట్లు వివిధ సంస్థల నుంచి రికార్డు బ్రేక్ చేస్తూ అప్పులు తెచ్చారు.

ఈ సొమ్ము ఏం చేశారో తెలియదు. కూటమి పాలన ఇంత దౌర్భాగ్యంగా ఉంటే, తమ పాలన అద్భుతం అని ఎల్లో మీడియాలో చెప్పుకోవడానికి సిగ్గు పడాలి. తల్లికి వందనంలో దగా, మోసం. విద్యాశాఖ మంత్రి లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమలు చేసిన అమ్మ ఒడి లెక్కలు తనకు అర్థం కావడం లేదంటూ అమాయకంగా మాట్లాడుతున్నాడు. ఆ మాత్రం అర్థం కాని మొద్దు అబ్బాయినని లోకేష్ అంగీకరిస్తున్నారా?.

**నాడు పథకాలకు రూ.4.58 లక్షల కోట్లు:**

వైఎస్సార్‌సీపీ కేవలం నాలుగు పేజీల మేనిఫేస్టోను విడుదల చేసి, వాటిలో ఏడాదిలోనే 90 శాతం అమలు చేసింది. తొలి ఏడాదిలోనే 3.58 కోట్ల మంది లబ్ధిదారులకు మేలు చేసింది. రూ.40,627 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశాం. అయిదేళ్ళలో ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) కింద రూ.2,73,756.17 కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశాం. నాన్ డీబీటీ కింద రూ.1,84,604.32 కోట్లు ప్రయోజనం చేకూర్చాం. అలా మొత్తం రూ.4,58,360.43 కోట్లతో అయిదేళ్ళలో ప్రజలకు వివిధ పథకాల కింద ప్రయోజనం కలిగించాం.

**మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఏదీ?:**

ఆడబిడ్డ నిధి ప్రకారం 18 ఏళ్లు నిండిన మహిళలు రాష్ట్రంలో 2.07 కోట్ల మంది ఉన్నారు. ఇందులో 18 నుంచి 59 ఏళ్ళ వారు 1.80 కోట్ల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.1500 చొప్పున ఇవ్వాల్సి వస్తే ఏడాదికి రూ.32,400 కోట్లు అవసరం. గత ఏడాది పూర్తిగా ఈ పథకం ఎగ్గొట్టారు. ఈ ఏడాది ఇస్తారో లేదో తెలియదు. దీపం పథకం కింద 1,59,20,000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కో కుటుంబానికి మూడు సిలెండర్లు ఇవ్వాలంటే ఒక్కో సిలెండర్ రూ.850 చొప్పున మొత్తం ఏడాదికి రూ.4,083.48 ఖర్చు చేయాల్సి ఉంది. కానీ చంద్రబాబు కేవలం ఒక్క సిలెండర్ మాత్రమే ఉచితంగా ఇచ్చి, దానికి చేసిన వ్యయం రూ.865 కోట్లు మాత్రమే. దీపం పథకాన్ని అమలు చేసేశామని చెప్పుకున్నారు. ఈ పథకంలో మొత్తం రూ.3218.48 కోట్లు ఎగ్గొట్టారు. ఉచిత బస్సు అన్నారు. ఈ పథకం అమలు చేస్తే ఏడాదికి రూ.3500 కోట్లు అవసరం. గత ఏడాది పూర్తిగా దీనిని ఎగ్గొట్టేశారు.

**హామీల అమలుకు కేటాయింపులు ఏవీ?:**

యాభై ఏళ్ళకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ అన్నారు. రాష్ట్రంలో ఈ కేటగిరిలో మొత్తం 20 లక్షల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.4000 చొప్పున పెన్షన్ ఇవ్వాలంటే ఏడాదికి రూ.9600 కోట్లు ఇవ్వాలి. గత ఏడాది ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? రాష్ట్రంలో ఇరవై లక్షల ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000 భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. అలా ఇవ్వాల్సి వస్తే రూ.7200 కోట్లు కేటాయించాల్సి ఉంది. కానీ, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అలాగే రైతుభరోసా కింద కేంద్రంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 53,58,266 మంది రైతులు ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.1,716 కోట్లు ఇవ్వాల్సి ఉంటే, దానికీ పంగనామాలు పెట్టేశారు.

**సాక్షి కార్యాలయాలపై దాడులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి:**

కొమ్మినేని శ్రీనివాసరావు వంటి సీనియర్ జర్నలిస్ట్‌ను కక్ష సాధింపుతో అరెస్ట్ చేసిన ఘటనపై సుప్రీంకోర్డు మొట్టికాయలు వేసింది. అయినా గుంటూరులో తెలుగుదేశం పార్టీ మహిళలు వైయస్ భారతమ్మ క్షమాపణలు చెప్పాలని ధర్నా చేశారు. అంతకు ముందు టీడీపీ కార్యకర్తలు పలుచోట్ల సాక్షి మీడియాపై విషం చిమ్మారు. కార్యాలయాలపై దాడులు చేశారు. తక్షణం వీటికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. సభ్యత, సంస్కారంతో వ్యవహరించాలని చంద్రబాబు, లోకేష్‌ను హెచ్చరిస్తున్నాం. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారు. వైఎస్సార్‌సీపీని భూ స్థాపితం చేయాలని చంద్రబాబు కలలు కంటున్నారు. తెలుగుదేశం తప్ప ఈ రాష్ట్రంలో మరే రాజకీయ పార్టీ ఉండకూడదని ఆయన అనుకుంటున్నారు. కానీ, అది ఏ మాత్రం సాధ్యం కాదు. నిజానికి రాబోయే రోజుల్లో చంద్రబాబు మళ్లీ రాష్ట్రం వదిలి పారిపోయే పరిస్థితి వస్తుందని అంతా అంటున్నారని అంబటి రాంబాబు చెప్పారు.

# అవినీతిని సహించేది లేదు...

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించండ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా :**

పింఛన్ల పింపిణీ : అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

అన్న క్యాంటీన్లు : పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు. ఆస్పత్రి సేవలు : క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

మున్సిపల్ సేవలు : రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.

ఆలయాలు : సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

ఏపీఎస్‌ఆర్టీసీ : శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

దీపం-2 :ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

రేషన్ : నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

## సంపాదకీయం

# ఇజ్రాయెల్ బాధ్యతారాహిత్యం

గాజాలో నరమేధం కొనసాగిస్తూనే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ మరో కుంపటి రాజేసింది. ఎలాంటి కవ్వింపూ లేకుండానే శుక్రవారం ఇరాన్‌పై దాడులకు దిగి రాజధాని టెహ్రాన్‌తో సహా అనేకచోట్ల బాంబుల వర్షం కురిపించింది. 200 యుద్ధ విమానాలు ఏకబిగిన సాగించిన ఈ దాడుల్లో ఇరాన్ సైన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న సైనిక దళాల చీఫ్, ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్, ఇరాన్ ఎమర్జెన్సీ కమాండ్ చీఫ్‌ల ప్రాణాలు తీయటంతో పాటు అణు కార్యక్రమంలో చురుగ్గా ఉంటున్న ఆరుగురు శాస్త్రవేత్తలను హతమార్చింది. ఇరాన్ అణు స్థావరాలను కూడా లక్ష్యం చేసుకున్నట్టు సమాచారం. ఆ దేశంపై తమ యుద్ధం ఆగదని కూడా ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రతీకారంగా ఇరాన్ వంద డ్రోన్‌లతో సాగించిన దాడి పెద్దగా ఫలించిన వైనం కనబడట్లేదు. అమె రికా అధ్యక్ష ఎన్నికలప్పుడూ, అధికారం స్వీకరించాకా ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి పదేపదే ప్రకటనలు చేశారు. కానీ ఇజ్రాయెల్ దుందుడుకు చర్య చూస్తుంటే ఆ ప్రకటనల్లోని నిజా యతీ ప్రశ్నార్థకమైంది. ఎందుకంటే అమెరికా లోపాయకారీ అనుమతి లేకుండా ఆ దేశం ఇలాంటి దాడులకు తెగించే అవకాశం లేదు. తాజా దాడుల్ని ఖండించకపోగా ఒప్పందం కోసం వస్తున్న అవకాశాలను ఇరాన్ కాలదన్నుకుంటున్నదని, ఇదే కొనసాగితే పరిస్థితి విషమం కావొచ్చని శుక్ర వారం ఆ దేశాన్ని ట్రంప్ హెచ్చరించిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. నిజాయతీ ఉంటే అణు ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగా ఈ దాడులేమిటని ఇజ్రాయెల్‌ను నిలదీసి ఉండాలి. చర్చలే అణు ఒప్పందానికి సంబంధించినవైనప్పుడు ఇరాన్ అణు శాస్త్రవేత్తల్ని హత్య చేయటం నేరపూరితమని చెప్పివుండాలి. ఆ పని చేయకపోగా ఇజ్రాయెల్ దాడుల్లో తమ ప్రమేయం లేదని, కనుక పశ్చిమాసియాలోని అమెరికన్ స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగొద్దని ఇరాన్‌ను హెచ్చరించింది. ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి తన దూతల ద్వారా చర్చలు మొదలెట్టాక వాటిని భగ్నం చేసే చర్యకు పాల్పడవద్దని ఆ మధ్య ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. అయితే అమెరికా విధిస్తున్న షరతులు తమకు సమ్మతం కాదని మూడు రోజుల క్రితం ఇరాన్ ప్రకటించాక పరిస్థితి మారింది. వాస్తవానికి వచ్చే ఆదివారం అమెరికా-ఇరాన్‌ల మధ్య మరో దఫా చర్చలు జరగాల్సి ఉంది. తాజా దాడుల తర్వాత వాటిని నిలిపివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అణుబాంబు వైపుగా అడుగులేస్తున్నదని ఇరాన్‌పై ఆరోపణలు చేసేవారు ఏ కవ్వింపూ లేకుండానే ఇజ్రాయెల్ దాడులు చేయటాన్ని ఏ రకంగా సమర్థిస్తారు? ఈ దాడులకు 24 గంటల ముందు పశ్చిమాసియా దేశాల్లోని తమ సైనికాధికారుల కుటుంబాలు వెనక్కి వచ్చేయాలంటూ పిలుపునివ్వటం, ఇరాక్ నుంచి దౌత్య వేత్తల్ని కూడా వెనుదిరగమని అమెరికా చెప్పటం గమనార్హం. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌కు విమానాలూ, క్షిపణులూ, ఇతర ఆయుధాలు పంపిస్తూ తాజా దాడులకు అమెరికాయే పూర్వరంగాన్ని సిద్ధం చేసిందా అనే అనుమానం కలుగుతోంది. అసలే ప్రపంచం పలు సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. కరోనా మహమ్మారి కాటేయటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిని ఉన్నాయి. అయిదేళ్లు కావస్తున్నా ఏ దేశమూ పూర్తిగా కోలుకున్న దాఖలా కనబడటం లేదు. అంతక్రితమే 1991లో కువైట్‌పై ఇరాక్ సాగించిన యుద్ధం మొదలుకొని ఇరాన్, సౌదీ అరేబియాల మధ్య టర్కీ, సిరియాల మధ్య తీవ్ర ఘర్షణలు సాగాయి. ఉగ్రవాదాన్ని అంతమొందించే పేరిట ఇరాక్‌పై అమెరికా, పాశ్చాత్య దేశాలు కొనసాగించిన యుద్ధం, లిబియాలో కల్లోలం సృష్టించి గడాఫీని అంతం చేయటం వంటి పరిణామాల నుంచి పశ్చిమాసియా ఇంకా కోలుకోలేదు. అక్కడ చాలా దేశాల్లో సాయుధ ముఠాలు పరస్పరం తలపడు తున్నాయి. ఇజ్రాయెల్-పాలస్తీనా వైరం సరేసరి. ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యా బయట కొచ్చే మార్గం తెలియక కొట్టుమిట్టాడుతోంది. దాన్నుంచి సాయం అందే దారులు మూసుకు పోవటంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మిలిటెంట్ల దాడుల తర్వాత దేశం విడిచి పరార య్యారు. ఇప్పుడక్కడ అమెరికా మద్దతుతో ఒకప్పటి అంతర్జాతీయ ఉగ్రవాది మహమ్మద్ అల్%-% షారా దేశాధ్యక్షుడయ్యాడు. సరిగ్గా నెలరోజుల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) సదస్సుకెళ్లిన ట్రంప్ ఆయనపై పొగడ్తల వర్షం కురిపించారు. ఇలా పశ్చిమాసియా రకరకాల క్లేశాలతో ఇప్పటికీ నెత్తురోడుతూ ఉండగా దాన్ని మరింత ఊబిలోకి నెట్టేలా తాజా పరిణామాలున్నాయి. ఇరాన్‌పై దాడి జరిగితే తాము మౌనంగా ఉండ బోమని ఆ మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. అదే జరిగితే ఇజ్రాయెల్ తరఫున అమెరికా నేరుగా రంగంలోకి దిగుతుంది. సారాంశంలో ఇజ్రాయెల్ దుందుడుకు చేష్టలు, అమెరికా గుడ్లప్పగించి చూడటం ఒక్క పశ్చిమాసియాను మాత్రమే కాదు... ప్రపంచాన్నే యుద్ధం అంచుల్లోకి నెడుతున్నాయి. తాను అధికారంలోకొచ్చాక ఇరాన్‌తో 46 ఏళ్లుగా కొనసాగుతున్న వైరానికి స్వస్తి పలుకుతానని, ప్రపంచంలో ఏ మూలనా అమెరికా సైన్యం ఉండాల్సిన అవసరం లేకుండా చేస్తానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలు ట్రంప్ మరిచారా? ఈ యుద్ధం కొనసాగితే తక్షణం హోర్ముజ్ జలసంధి మూతబడి ప్రపంచ దేశాలకు పోయే 25 శాతం ముడిచమురు, సహజ వాయు రవాణా నిలిచిపోతుంది. పర్యవసానంగా అంతంతమాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలుమరింత కుంగుతాయి. ఇక అమెరికా, రష్యా, చైనాలు నేరుగా దిగితే జరిగే పరిణామాలు ఊహకందని ఉత్పాతాన్ని సృష్టిస్తాయి. అగ్రరాజ్యాలు... ముఖ్యంగా అమెరికా తమ మూర?త్వాన్ని విడనాడి ఇజ్రాయెల్‌ను దారికి తేవాలి. లేనట్టయితే భవిష్యత్తరాలు క్షమించవు.

## సాహిత్యమూ, పాత్రికేయమూ

# కలిసిన జీవనయానం



తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు ౨ నండూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్హత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో "ఆంధ్రప్రభ" పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గొల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కు పెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'ఖారా? నాఖ్యానము', 'జెజి మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు. ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయ-నవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభవాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది. 1993లో "హాస్య రచయిత"గా విశ్వవిద్యాలయ ప్రత్యేక గుర్తింపు పొందారు. అతని రచనా వైవిధ్యం, భాషలో సరళత, లోతైన విశ్లేషణ సామర్థ్యం, మరియు నిర్భయంగా భావాలు చెప్పగల ధైర్యం ఆయనను అసామాన్య రచయితగా నిలిపాయి. వ్యక్తిగతంగా ఆయన అతి సామాన్యుడిగా, మితభాషిగా, పరిపక్వ విశ్లేషణతో కూడిన అరుదైన వ్యక్తిగా పేరుగాంచారు. ఆయనతో పనిచేసిన యువ రచయితలు, పాత్రికేయులు ఆయన దగ్గర నుండి స్పష్టత, నిబద్ధత, శాస్త్రీయతను నేర్చుకున్నారు. ఆయన సోదరుడు నండూరి రామ్మోహనరావు కూడా ప్రముఖ పాత్రికేయుడు. ఆయన భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి కూడా ఆయన వారసత్వాన్ని గౌరవించేవారే. నండూరి పార్థసారథి పేరు, రచనలు, విమర్శా దృక్కోణం తెలుగుకు ఒక ఆత్మీయమైన ఖ్యాతిని తెచ్చాయి. ఆయన జీవితం ౨ రచనకు అంకితమైన జీవితం. ఆయన పదాలు ౨ నవ్విస్తూ, తోచిస్తూ, చదివించిన తర్వాత ఆలోచింపజేసే పదాలు. అలాంటి రచయితలను ఒక్కసారి చనిపోయారని చెప్పినా, నిజంగా వాళ్లు చదివే ప్రతి పాఠకుడి హృదయంలో నవ్యంగా పునర్జన్మిస్తుంటారు. తెలుగు పత్రికా, సాహిత్య రంగాలకు చేసిన ఆయన సేవలు ఎనలేనివి. నండూరి పార్థసారథి సాహిత్యమూ, దృక్కోణమూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఆయన జ్ఞాపకాలను, రచనలను మనం గౌరవంగా, స్ఫూర్తిగా భావించాలి.

## తాత్వికత, మానవతా సమ్మేళనాలు

# బుచ్చిబాబు రచనలు



తెలుగు సాహిత్యంలో 'బుచ్చిబాబు' అనే పేరు వినగానే, మనిషి అంతరంగాన్ని, మానసిక సంఘర్షణలను సూక్ష్మంగా విచిత్రంగా ఆవిష్కరించే రచయితగా ఒక ప్రత్యేక గుర్తింపు వెంటనే ఉట్టిపడుతుంది. బాహ్య ప్రపంచపు చిత్రణ కన్నా వ్యక్తి అంతర్మనస్సు, బాధలు, ఆత్మవేదన, ఆలోచనల ప్రవాహాన్ని తన రచనల్లో ఆవిష్కరించిన బుచ్చిబాబు, కాలానుగుణంగా మార్పులకు లోను కాని సాహిత్య సంపదను తెలుగు భాషకు అందించారు. ఆయన రచనలు తాత్వికతతో పాటు మానవతా భావనల సమ్మేళనంగా నిలుస్తాయి.బుచ్చిబాబు అసలు పేరు శివరాజు వెంకట సుబ్బారావు. ఆయన 1916 జూన్ 14న ఏలూరులో జన్మించారు. విద్యాభ్యాసం గుంటూరు, మద్రాస్, నాగపూర్‌లో సాగి, ఎం.ఏ. పూర్తి చేసి ఆంగ్లంలో పదునైన పరిజ్ఞానాన్ని పొందారు. కొంతకాలం ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన 1945 నుండి మరణించే వరకు ఆలిండియా రేడియోలో విధులు నిర్వహించారు. ఆంగ్లంలో 'సంతోష్ కుమార్' అనే కలం పేరు తోనూ, తెలుగులో 'బుచ్చిబాబు'గా రచనలు చేశారు.బుచ్చిబాబు రచనా ప్రస్థానం విద్యార్థి దశలోనే మొదలైంది. ఆంగ్లంలో 'జువెనిలియా', 'బ్రోకెన్ వయోలిన్' వంటి కవితలతో పాటు, తెలుగులో 'పశ్చాత్తాపం' కథతో ప్రారంభమైన ఆయన సాహిత్య యాత్ర అనేక రూపాల్లో వికసించింది. ఆయన రచనలపై సోమర్‌సెట్ మామ్, ఓ.హెన్రీ ప్రభావం స్పష్టంగా కనిపించినా, తనదైన శైలితో, స్వయంగా అభివృద్ధి చెందిన రచయితగా గుర్తింపు పొందారు.బుచ్చిబాబు సుమారు 82 కథలు, 40 పైగా వ్యాసాలు, నాటికలు, నాటకాలు, ఒకే ఒక నవల, వచన కావ్యం, సాహిత్య పరామర్శ గ్రంథం, స్వీయ చరిత్ర మొదటి భాగం, పీఠికలు, పరిచయాలతో తన రచనా సామర్థ్యాన్ని విస్తరించారు. బుచ్చిబాబు రచనలలో మైలురాయి అయిన రచన "చివరకు మిగిలేది" అనే నవల. ఇందులోని దయానిధి అనే పాత్ర మానవ సంబంధాల్లోని సంక్లిష్టతలను, మానసిక వ్యధలను ప్రతిబింబిస్తుంది. తల్లి పాత్రపై వచ్చిన నిందలు, కుటుంబ అనుబంధాల తూటాలు, వ్యక్తిత్వ విపరిణామం వంటి అంశాలను తాత్వికం గాను, భావోద్వేగపూరితం గానూ విశ్లేషించారు. ఈ నవల, వ్యక్తి అంతరంగ యాత్రగా సాగిపోతూ, మానసిక పరిశీలనకు ప్రతినిధిగా నిలుస్తుంది.'అజ్ఞానం' వచన కావ్యంగా వెలువడిన బుచ్చిబాబు తాత్విక రచన. ఇందులో జ్ఞానం, అజ్ఞానం మధ్య పరస్పర సంబంధాన్ని ప్రశ్నిస్తూ, మానవ లోపాలను, ఆశయాలను రచయిత బహిర్గతం చేస్తాడు.బుచ్చిబాబు కథల సంపుటాలు 'మేడమెట్లు', 'బుచ్చిబాబు కథలు' మొదటి, రెండవ భాగాలు రూపంలో ప్రచురించ బడ్డాయి. 'నన్ను గురించి కథ వ్రాయవూ?', 'అరకులోయలో కూలిన శిఖరం', 'ముగింపు మీకు తెలుసు' వంటి కథల్లో ఆయన లోతైన మానవ అర్థవంతతను, మానసిక సంఘర్షణలను ఆకళింపు చేస్తారు. సాధారణ సంఘటనలనే అసాధారణమైన మనోభావాల చిత్రణగా మలచడంలో ఆయన నైపుణ్యం చూపారు. నాటక రచన లోనూ బుచ్చిబాబు ప్రత్యేక స్థానం సంపాదించారు. 'ఆద్యంతాలు మధ్య రాధ', 'ఉత్తమ ఇల్లాలు', 'ఒకే నిద్ర – ఎన్ని కలలు' వంటి నాటకాలు సామాజిక సంబంధాల్లోని సున్నితత్వాన్ని, భావోద్వేగాల సంఘర్షణను ప్రతిబింబించాయి. నాటికల రూపంలో వచ్చిన 'శిష్యరక్షిత', 'ఒమర్ ఖయ్యాం' వంటి రచనలు వచన ప్రాముఖ్యతను సూచిస్తాయి. 'షేక్స్పియర్ సాహిత్య పరామర్శ' వంటి గ్రంథం ద్వారా బుచ్చిబాబు సాహిత్య విమర్శకుడి గానూ గొప్ప చైతన్యాన్ని ప్రదర్శించారు. ఆయన ఆత్మ కథాత్మక రచన 'నా అంతరంగ కథనం'లో తన బాల్యానుభవాలను పంచుకోగా, 'నన్ను మార్చిన పుస్తకం' వంటి వ్యాసంలో వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన రచనల్ని గుర్తుచేశారు.బుచ్చిబాబు రచనా శైలి విశిష్టమైనది. పదజాలంలో ఆర్భాటం లేకుండా, అంతర్ముఖత కలిగిన భాషను ఉపయోగించడంతో పాటు, పాత్రల మానసిక స్థితిగతుల్ని ఆవిష్కరించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచారు. బాహ్య సంఘటనలను కథాంశంగా తీసుకొని, వాటి వెనుక దాగి ఉన్న మానవ భావజాలాన్ని ఆయన వెలికి తీశారు. తాత్వికత, మానవ సంబంధాల విశ్లేషణ, వ్యక్తి మనోభావాల సూక్ష్మ చిత్రణలో ఆయన రచనలు అగ్రగామిగా నిలుస్తాయి.బుచ్చిబాబు రచనలు వ్యక్తిగత అనుభవాలనే గాక, సమాజాన్ని దాని ప్రక్కనుండి గమనించి ప్రతిబింబించే ప్రయత్నంగా కూడా నిలుస్తాయి. మానసిక సంఘర్షణకు మౌలిక గమనాన్ని ఇవ్వడం ద్వారా, ఆయన రచనలు ఆత్మన్వేషణకు మార్గదర్శిగా మారాయి.1967 సెప్టెంబరు 20న బుచ్చిబాబు హృద్రోగంతో మరణించారు. కానీ ఆయన రచనలు, ఆలోచనలు, తాత్విక విశ్లేషణలు సమకాలీనతను అధిగమించి, శాశ్వత రూపంలో నిలిచి పోయాయి. ఒకే నవలతో తెలుగు నవలా సాహిత్యంలో అపూర్వ స్థానం పొందిన బుచ్చిబాబు, తక్కువ రచనలు చేసినా, నాణ్యతతో ఆ స్థాయిని చాటుకున్నారు. తెలుగు సాహిత్యంలో బుచ్చిబాబు ఒక మనో విశ్లేషకుడిగా, జీవితాన్ని లోతుగా పరికించే తాత్వికుడిగా, మానవతా భావనలకు ప్రతినిధిగా నిలిచారు. ఆయన రచనలు కాలానుగుణ మార్పులపై ప్రభావం చూపగలిగిన అర్థవంతమైన సాహిత్యంగా పాఠక హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తున్నాయి.

# చంద్రబాబు ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించే ప్రయత్నాలకు ఈ తీర్పు గట్టి హెచ్చరిక

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

**పాతపట్నం జూన్ 14 ప్రజా జ్యోతి న్యూస్** కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని సుప్రీంకోర్టు తీర్పుతో రుజువైందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతున్నాయని, ఇది కూటమి ప్రభుత్వానికి చెంప పెట్టు వంటిదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తోందని అన్నారు.టీడీపీ ప్రభుత్వం సాక్షి మీడియా గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న పనులు అత్యంత హేయమైనవి, అప్రజాస్వామికమైనవి అని తీవ్రంగా ఖండించారు. ఇటీవల "సాక్షి కార్యాలయాలపై పథకం ప్రకారం టీడీపీ కూటమి నేతలు దాడులు చేసారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అరాచకాలు పతాక స్థాయికి చేరాయన్నారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు సుప్రీంకోర్టు గట్టిగా బుద్ధి చెప్పింది" అని అన్నారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించే ప్రయత్నాలకు సుప్రీంకోర్టు తీర్పు గట్టి హెచ్చరిక అని ఆమె స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికా స్వేచ్ఛను అణచివేయడం, మీడియా సంస్థలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రజాస్వామ్య సూత్రాలను, పత్రికా స్వేచ్ఛను బలంగా విశ్వసిస్తుందని, సాక్షి మీడియా గ్రూప్‌పై జరుగుతున్న ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం "రెడ్ బుక్ రాజ్యాంగం" పేరుతో అక్రమ అరెస్టులు ఆపాలని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు.మొత్తంగా, సుప్రీంకోర్టు తీర్పును పత్రికా స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి లభించిన విజయంగా, రాష్ట్ర ప్రభుత్వానికి ఒక గుణపాఠం అని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ అరాచక పరిస్థితులపై ప్రజలు ఆలోచిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.



# డా పి.సి.రాయులు ఆధ్వర్యంలో ఘనంగా కుమార మంగళం బిర్లా జన్మదిన వేడుకలు.

**జూన్ 14 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా 58వ జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (5) ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా పి.సి.రాయులు అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి , తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా కేక్ కట్చేసి, అనంతరం 1000 మంది స్థానిక పేద ప్రజలకు ఈ సందర్భంగా అన్నదాన వితరణ చేయడం జరిగినది.ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) చైర్మన్ డా? పి.సి.రాయులు మాట్లాడుతూ పద్మ భూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి 28 సంవత్సరాల వయసులోనే ఆదిత్య బిర్లా గ్రూప్ బాధ్యతల స్వీకరించి నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి అనేక రంగాలలో దాదాపు ప్రత్యక్షం గా 2 లక్షల మంది ఉద్యోగులు వారి సంస్థల్లో పనిచేస్తున్నారని పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పనిచేస్తున్నారని అన్నారు. వారి పూర్వీకులు కూడా దేశ సేవ చేశారని, వారు , వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆ దేవదేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని, తెలిపారు. 2025 సంవత్సరానికి గాను ది గ్లోబల్ లీడర్ షిప్ అవార్డు పొందారని తెలియజేసారు. అలాగే గత 20 సంవత్సరములుగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నామని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి అలాగే పేద మహిళలకు అన్ని రకాల వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలియజేస్తూ, కోవిడ్ సమయంలో కూడా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ద్వారా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, తెలంగాణ గవర్నర్ గారి ద్వారా కూడా అవార్డులు కూడా పొందామని తెలియజేస్తూ ఈ ట్రస్టు ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిటిడి బోర్డు మెంబర్ జి.భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డా పి.సి.రాయులు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా గారు వ్యాపార రంగంలో విస్తరించినప్పటికీ సేవా కార్యక్రమాలు కూడా చేస్తుండడం గొప్ప విషయమని వారి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని తెలియజేస్తూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, డా పి.సి.రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు, ట్రస్టు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## మోనింగి వాణి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్





**హిరమండలం జూన్ 14 ప్రజాజ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మేజర్ పంచాయతీలో ఉన్న మోనింగి వాణి చెరువు అభివృద్ధికై ఉన్నత అధికారులతో మాట్లాడి చెరువు అభివృద్ధికి సహాయ సహకారాలు చేస్తానని హామీ ఇచ్చిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వల్ల గతంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు నిధులు మంజూరు చేశారు కానీ గత నాయకులు నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్నత అధికారులతో మాట్లాడి తక్షణమే ఎంజిఎన్ఆర్ఇజిఎస్, నిధులు ద్వారా మోనింగి వాణి చెరువు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కుర్మా గ్రామంలో జరిగిన అగ్ని ప్రమా ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్





అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించి సమగ్ర నివేదికను త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని
ఉన్నత అధికారులను ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆం

**హిరమండలం జూన్ 14 ప్రజాజ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం అంతకపల్లి గ్రామపంచాయతీలో ఆధ్యాత్మికంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రకృతి సేద్యం చేస్తూ రాధాకృష్ణ పారాయణం పటిస్తున్న కుర్మా గ్రామంలో ఇటీవలే సంభవించిన అగ్ని ప్రమాద విషయాన్ని తెలుసుకొన్న పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘటన స్థలాన్ని పరిశీలించారు.అనంతరం అయన మాట్లాడుతూ అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించి నివేదికను త్వరితగతిన ఉన్నత అధికారులను ఆదేశాలు జారీ చేశారు అనంతరం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు కార్యక్రమంలో మండల తహసిల్దారు, ఎంపీడీవో ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ,సబ్ ఇన్స్పెక్టర్, సచివాలయం సిబ్బంది,తోపాటు ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు, మండల అధ్యక్షులు యళ్ళ నాగేశ్వరరావు ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్కులర్ జారీ

ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కి కృతజ్ఞతలు తెలిపిన ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు

**(పోలవరం ఏలూరు ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 14** ఏలూరు ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు అడిగిన వెంటనే జర్నలిస్ట్ ల సమస్య పై స్పందించి... ఏలూరు జిల్లా వ్యాప్తంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ లో విద్యనభ్యసిస్తోన్న వారికి స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ సర్కులర్ జారీ చేసిన ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కి అలాగే జిల్లా విద్యాశాఖా అధికారి యం. వెంకట లక్ష్మమ్మ కి ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడాది అలాగే ప్రస్తుత ఏడాది కూడా ఫీజు రాయితీ కల్పించాలని అడిగిన వెంటనే జర్నలిస్టుల సమస్య పై స్పందించిన తీరుపై ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జబీవుల్లా (జబీర్ ) ధన్యవాదాలు తెలిపారు.



## విమాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ



**పాతపట్నం జూన్ 13 ప్రజాజ్యోతి న్యూస్** అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్ భాయ్ విమానాశ్రయం సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో 265 మంది మరణించిన వారికి నివాళులు అర్పించి, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని పాతపట్నం బస్ స్టాండ్ నుండి ఆల్ ఆంధ్రా రోడ్డు వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించడం జరిగింది.

## కల్లూరు లో తెలుగు తమ్ముల్లు తల్లికి వందనం సంబరాలు



**జూన్ 14 గార్లదిన్నె ప్రజా జ్యోతి న్యూస్:** సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో నీలం సంజీవరెడ్డి సర్కిల్ వద్ద కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం కింద ప్రతి తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి కుటుంబ సభ్యులు మరియు లబ్ధిదారులు అందరూ కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎంతమందైనా పిల్లలు ఉన్నా ప్రతి విద్యార్థి తల్లులు ఖాతాలో 13000 రూపాయలు నేరుగా బదిలీ చేశారు. మిగిలిన ?2000 పాఠశాల అభివృద్ధి కోసం వినియోగిస్తారు ,ఈ పథకం ద్వారా 67 లక్షల మంది విద్యార్థులకు 42 లక్షల మంది తల్లులకు ఈ పథకం వర్తిస్తుంది.తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేసినందుకు టిడిపి కుటుంబ సభ్యులంతా పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.టిడిపి కార్యకర్తలు మాట్లాడుతూ ఈ పథకం విద్యార్థి భవిష్యత్తుకు భరోసా, తల్లికి వందనంతో ప్రతి కుటుంబానికి అండ,ఎన్నికల హామీలో భాగంగా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రోత్సహించారని,అలాగే చంద్రబాబు నాయుడు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని ,ప్రతి తల్లికి ఆర్థిక చేయూత అందిస్తూ,వారి పిల్లలు ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల మధు,సామల రాజన్న,సామల రామాంజనేయులు, టి రామాంజనేయులు, వలి ఖాన్ ,ఎల్ఐసి ఆది ,రమణయ్య,ఎర్రి స్వామి, గణేష్, సాయి, పెద్దన్న, దూద్ వలి, జగ్గాల శీనా, కృష్ణమూర్తి శ్రీనివాసులు, సురేష ,కేశప్ప,ఆంజనేయులు టిడిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు


## స్థానిక మార్కెట్ యార్డ్ లో మాస్ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు,

సచివాలయ సిబ్బంది.



**పాతపట్నం జూన్ 14 ప్రజా జ్యోతి న్యూస్** యోగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతిరోజు యోగా చేయడానికి ఒక అలవాటుగా ప్రతి ఒక్కరూ మార్చుకోవాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మాస్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మే 21వ తారీకు నుండి జూన్ 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ యోగా కార్యక్రమాల్ని అందరూ చక్కగా వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిరోజు యోగ తప్పనిసరిగా చేసేటట్టు ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. మండలంలో 187 మంది శిక్షకులు 27,882 మందిని యోగ నేర్పడానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ఈనెల 21 వ తేదీన జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా భారీగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు చెప్పారు. ఈ యోగా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతి సచివాలయ పరిధిలో మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రకుమారి, డిప్యూటీ తాసిల్దారులు రమణ, ప్రసాదరావు, స్థానిక పంచాయతీ కార్య నిర్వహణ అధికారి రామచంద్ర రావు, యోగ శిక్షకులు రమేషు, మరియు పాతపట్నంలో మూడు సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## కైగాల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి




**తాళ్లపూడి,జూన్14, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కైగాల రాంబాబు, కైగాల శ్రీనివాస్ తల్లి రత్తమ్మ ఇటీవల మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయనతో పాటు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, టిడిపి మండల అధ్యక్షుడు నామన.పరమేశ్వరరావు, సిద్దన రాధాకృష్ణ, అంబటి కృష్ణ పరామర్శించిన వారిలో ఉన్నారు

# నిత్య సహాయ గోదావరి మేరీమాతద పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న ఎస్సీ కమిషన్

చైర్మన్ కె.ఎస్. జవహర్





**తాళ్లపూడి, జూన్14, ప్రజాజ్యోతి న్యూస్** ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో గోదావరి నది ఒడ్డున ఉన్న నిత్య సహాయ గోదావరిమేరీమాతపుణ్యక్షేత్రాన్ని కె. ఎస్. జవహర్ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జవహర్ ని సత్కరించిన ఫాదర్ ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ ఫాదర్ జాన్ మరియు సంఘ ప్రార్థనలు చేసినవిశ్వాసులకు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యే నేపథ్యంలో పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు చూపిన బాటలో చక్కగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల గత ప్రభుత్వంలో హత్యలకు గురైన కుటుంబాలను కలవడం జరిగిందని గత ప్రభుత్వంలో బాధితులకు తగిన న్యాయం జరగలేదని బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిషన్ తరపు నుండి తప్పకుండా వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో దళితులపై జరిగే దాడులపై త్వరలో ప్రతి జిల్లాలో రివ్యూ నిర్వహించడంజరుగుతుందని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి వారం ఎస్సీ కమిషన్ కార్యాలయం విజయవాడలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎవరికైనా ఏ సమస్య ఉన్న నేరుగా కలవచ్చునని లేకపోతే పోస్ట్ ద్వారా తెలియపరచవచ్చునని పేర్కొన్నారు అనంతరం తాళ్లపూడి బిజెపి నాయకులు కలిశెట్టి సన్యాసి నాయుడు ఎస్సీ కమిషన్ చైర్మన్ కు పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అత్తూరి. రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్, జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్, అడ్వకేట్ కొప్పాక నరసయ్య, పసలపూడి బోస్, మల్లిపూడిరాంబాబు ,వెంపా నాగేశ్వరరావు కొప్పాక పోసియ్య, మెరిపో వెంకట్రావు, ఇమ్ము, వినోద్, సతీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దాపురం నవోదయలో నిర్వహించిన పేరెంట్ టీచర్ కౌన్సిల్ సమావేశం






**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** నూతన కమిటీని ఎన్నుకున్న 450 మంది విద్యార్థుల తల్లిదండ్రులు నూతన కమిటీతో తొలి సమావేశం నిర్వహించిన ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి పెద్దాపురం, పెద్దాపురంలో పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో శనివారం పేరెంట్ టీచర్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమావేశంలో 450 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని వారి నుండి అందరి ఏకాభిప్రాయంతో అన్ని తరగతుల నుండి తుమ్మల దుర్గ నాగేశ్వరరావు,ఎం కిషోర్,ఎస్ ఆదిలక్ష్మి,ఎ నారాయణ,ఎం రామలింగేశ్వరరావు,కె ఉష శ్రీనివాస్,జి విష్ణు,పి శ్రీనివాస్,ఎన్ సూరిబాబు స్టూడెంట్ పేరెంట్ ప్రతినిధులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.కమిటీ విధి విధానాల గురించి ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి నిర్వహించిన తొలి సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కె రామకృష్ణయ్య మాట్లాడుతూ నవోదయ విద్యాలయ అభివృద్ధికి మరియు పురోగతికి తల్లిదండ్రుల యొక్క సహాయ సహకారాలు ఎంతగానో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ నుండి కమిటీలో ఐదుగురు సభ్యులని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.సనపల సత్యనారాయణ పీజీటీ(ఇంగ్లీష్),డి చక్రవర్తి పీజీటీ (మ్యాథమెటిక్స్),వి జగన్మోహన్రావు పిజిటి (హిస్టరీ), వి ప్రేమలత ఎస్ యు పి డబ్ల్యు టీచర్ మరియు శ్రీమతి మధుబాల టిజిటి (సైన్స్)లని కమిటీలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

## తామరపల్లిలో డ్రంక్ డ్రైవింగ్, రేస్ డ్రైవింగ్పై పోలీసులు కఠిన చర్యలు



**గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** తామరపల్లి: ఇటీవల కాలంలో తామరపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్, రేస్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు ఎక్కువయ్యాయి. ఈ పరిస్థితిని అరికట్టడానికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఎస్సై సాయి కృష్ణ తామరపల్లిలో ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాత్రి సమయాల్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో ఛెక్పోయింట్లు ఏర్పాటు చేస్తున్నారు. మద్యపానం తర్వాత వాహనాలు నడిపేవారిని, వేగంగా వాహనాలు నడిపేవారిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాయి కృష్ణ తెలిపారు. "డ్రంక్ డ్రైవింగ్ చేస్తే ?10,000 జరిమానా, 6 నెలల కారాగార శిక్ష విధిస్తాము. రేస్ డ్రైవింగ్ చేసేవారిని కూడా కఠినంగా వెతుక్కుంటాము" అని ట్రాఫిక్ డీఎస్పీ తెలిపారు. ప్రజలు ఎప్పుడు డ్రంక్ డ్రైవర్లను చూసినా 100 నంబర్కు ఫోన్ చేయాలని పోలీసులు కోరారు. ఇలాంటి సమస్యల నివారణకు ప్రజలు కూడా సహకరించాలని అధికారులు అభ్యర్థించారు.

## గ్రామంలో ముమ్మరంగా పంచాయతీ పనులు



పలు వీధుల్లో నూతన కల్వర్టు లలో పలకలు ఏర్పాటు
పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ
నూతన బోర్లను ప్రారంబించిన టిడిపి నేతలు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ నిర్వాహన నేపథ్యంలో పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా పనులను చేపట్టారు. ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చొరవతో కనకల వీధి ,రామ్మోహన్ నాయుడు కాలనీ లలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు కల్వర్టు లలో స్లాబ్ ఏర్పాటు చేసి సిమెంట్ పలకలు, హౌసింగ్ లే అవుట్ల లో మూడు నూతన బోర్లను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో ఎక్కడా పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముమ్మరంగా కాలువల్లో నుండి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు పర్యవేక్షణ లో చేపట్టారు. ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారు పండుగకు రానున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులూ పడకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు ఈ. ఓ తెలిపారు. వీటితో పాటు ప్రతీ ఇంటికి రెండు గోను సంచులను అందించడం జరుగుతుందని ప్రతీ ఒక్కరూ వాటిని వినియోగించుకుని తమ ఇండ్లలో వాడే చెత్తను గోని సంచులలో వేసి తమ తమ వీధుల్లోకి వచ్చే పంచాయతీ చెత్త బండికి అప్పగించాలన్నారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి ,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,,టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ హౌసింగ్ లే అవుట్ లలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్లను ప్రారంభించారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



**బేతంచెర్ల : జూన్ 14(ప్రజా జ్యోతి)** ప్రపంచ రక్తదాతల దినోత్సవం బేతంచర్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు మరియు శ్రీనగర్ కాలనీ యందు వరల్డ్ బ్లడ్ డోనర్ డే లైఫ్ యువనేత్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రముఖ పారిశ్రామిక వేత్త వ్యాపార దిగ్గజం మరియు సమితి కార్యదర్శి అయిన గుండా గోపాల్ విద్యార్థులకు రక్త దాన ఆవశ్యకత తెలియ చేసారు. లైఫ్ యువనేత్ర సేవా సమితి సభ్యులు అక్బర్ హుస్సేన్ రక్త దానం చేయడం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడాబాడతా యని చెప్పారు. రక్త దానం -నేత్ర దానం -అవయవ దానం ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.తిరుమలేష్ గౌడ్, గుండా గోపాల్, నాగేశ్వర్ రెడ్డి, దినేష్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీనియర్ అడ్వకేట్ నందిపల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన జనసైనికులు






**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** విష ప్రచారాలు మానుకోండి అభివృద్ధికి సహకరించండి అధికారంలోకి వస్తే అందరికీ మంచి చేస్తాం చెప్పి రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టింది అందులో భాగంగానే తల్లికి వందన పథకానికి అందరికీ డబ్బులు జమ చేస్తామని చెప్పి చేసి చూపించిన ప్రభుత్వం కూటం ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విష ప్రచారాలు మానుకోవాలని నాయకుల ఆధ్వర్యంలో శనివారం పామిడి పట్టణంలో ఆంజనేయ స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు అనంతరం జనసైనికులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్కరికి మంచి చేయాలను ఉద్దేశంతోనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయితే అందరికీ జరుగుతున్న ఉద్దేశంతోనే బాబు నాయుడు అడుగుజాడల్లో నడుచుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్న నాయకుడు కళ్యాణ్ కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి చూసి ఓర్వలేక విష ప్రచారాలు చేస్తున్నారు ఇప్పటికైనా విష ప్రచారాలు మానుకొని చూసి ఆనందించండి ఎందుకంటే గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమ్మబడి అనే పేరుతో ఇంటికి ఒకరికి లబ్ధి చేకూరుస్తే ప్రభుత్వం లబ్ధి కురుస్తామని చెప్పారు చేసి చూపించారు గతంలో కొంతమంది ఎక్కడో డబ్బులు పడ్డాయో లేదో అని అనుమానాలు ఉండేవే ఇప్పుడు పామిడి పట్టణంలోనే కుటుంబంలో ఐదు మందికి అకౌంట్లో డబ్బులు జమ కావడంతో వారు సంతోషాలు హద్దులు లేకుండా పోయా ఎందుకంటే అమ్మబడు ఒకరికి ఇచ్చి ఇంట్లో చాలామంది కష్టాలు పడేవారు ఇప్పుడు మాత్రం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ న్యాయం ఖాయం ఎందుకంటే రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ బతకాలో కచ్చితంగా నెరవేరుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శరత్ ప్రధాన కార్యదర్శులు జగదీష్ షేక్షావలి జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము జమీర్ కత్రిమల సుబ్బు లాయర్ సతీష్ సూర్య ఆటో సిద్ద మధుసూద చిన్న అశోక్ అబ్దుల్ వెంకటరెడ్డి కుల్లాయప్ప హెూటల్ సాయి జనసేన పార్టీ నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## యోగం వికసిత్ భారత్‌కు మార్గదర్శి

కలెక్టర్







**బాపట్ల జూన్ 14 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రతీ ఒక్కరి జీవితంలో యోగం ఒక భాగమవాలని, దీని ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగవుతుందని కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. పివి పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన యోగాసనాల ప్రదర్శనలో పాల్గొన్న వారు యోగంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన పొందారు. కేర్ నాచురోపతి కళాశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలకు గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. యోగం మందులా, ఖర్చులా కాకుండా ఆరోగ్యానికి మార్గమని కలెక్టర్ అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యలంక బీచ్‌లో భారీ స్థాయిలో యోగాంధ్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి.డి. కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డ్వామా పిడి జయలక్ష్మి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగ చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి



**బేతంచెర్ల:జూన్ 14(ప్రజా జ్యోతి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించుచున్న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మవారి శాల కోటారెడ్డి కళ్యాణ మండపం బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం రోటరీ క్లబ్, సుమేధా స్కూలు, శేషారెడ్డి స్కూలు, పాలిటెక్నిక్ కాలేజీ, అమ్మవారి శాల మొదలగు వేదికల వద్దకు కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది హాజరై అక్కడికి వచ్చిన ప్రజల చేత యోగ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. చివరగా శ్రీ చౌడేశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమాలకు యోగ గురువు సముద్రాల మద్దిలేటి స్వామి , హాజరై అక్కడికి విచ్చేసిన ప్రజలచె యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ , ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, కౌన్సిలర్లు, నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు శానిటరీ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## గుమ్మకోట సచివాలయంలోయోగ కార్యక్రమం నిర్వహించిన అంగనవాడి కార్యకర్తలు

నాయకులు



**అనంతగిరి జూన్ 14.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** విశాఖపట్నం కేంద్రంలో ఈనెల 21.వ తేదీన జరుగునున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయ వంతంపురస్కరించుకొని. మండలంలో గుమ్మ కోట గ్రామపంచాయతీ.గుమ్మ కోట గ్రామ సచివాలయంలో గుమ్మ కోటగ్రామ సర్పంచ్అప్పారావు. (వై.ఎస్. ఆర్) తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మజ్జి భీమరాజుల ఆధ్వర్యంలో శనివారం నాడు అంగనవాడి కార్యకర్తలు.నాయకులు కలిసి యోగా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు అప్పారావు. భీమరాజులు మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదముతో ప్రజలు ముందుకు వెళ్లి ప్రతిరోజు ఉదయం కొంత సమయం కేటాయించి.ఎవరికివారు యోగా చేస్తే మంచి ఫలితం ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు బిడ్డ మహేష్. సోములు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై లోతైన దర్యాప్తు చేపడుతున్నాం

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** గంజాయి అక్రమ రవాణకు పాల్పడి, ఆస్తులు సంపాదిస్తే, వాటిని అటాచ్ చేస్తామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్. ఇప్పటికే ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలో నమోదైన రెండు గంజాయి కేసుల్లో ఇద్దరు నిందితుల నుండి సుమారు రూ.2.5 కోట్ల ఆస్తులను సీజ్ చేసామన్న జిల్లా ఎస్పీ. ఇతర గంజాయి కేసుల్లో నిందితుల ఆస్తులను గుర్తించి, చర్యలు చేపడతామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్. గంజాయి అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగంకు పాల్పడి, జిల్లాలో పట్టుబడిన కేసుల్లో, అరెస్టుకాబడిన నిందితులు సంపాదించిన అక్రమ ఆస్తులను ఫ్రీజ్ చేసేందుకు చర్యలు చేపుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 14న తెలిపారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలతో ఈ తరహా కేసుల్లో మరింత లోతైన దర్యాప్తు చేపడుతూ, వారు సంపాదించిన స్థిర, చరాలస్తులు, బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నామని, బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గంజాయి అక్రమ వ్యాపారులను హెచ్చరించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణ, నిల్వలు, విక్రయాలు, వినియోగంకు పాల్పడే వ్యక్తులపై ఇప్పటికే పలు కేసులు నమోదు చేసామన్నారు. ఈ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం కాకుండా, అందుకు బాధ్యులైన ప్రధాన నిందితులపై కూడా కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి అక్రమ రవాణ, వ్యాపారాలను నియంత్రించేందుకు వారు సంపాదించిన అక్రమ ఆస్తులను కూడా స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో నమోదైన గంజాయి కేసుల్లో అరెస్టుకాబడిన ప్రధాన నిందితుల బ్యాంకు ఖాతాలను, కొనుగోలు చేసిన వాహనాలు, భూములు, ఇండ్లను, ఇతర స్థిర, చరాస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎస్.కోట పోలీసు స్టేషనులో నమోదైన రెండు గంజాయి కేసుల్లో ఇద్దరు నిందితుల నుండి సుమారు రూ.2.5 కోట్ల ఆస్తులను ఫ్రీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విశాఖపట్నంలో నివాసం ఉంటున్న శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ అలియాస్ పుతిన్ అనే వ్యక్తిపై ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, విశాఖపట్నం సిటీ పరిధిలో ఏడు గంజాయి కేసులు నమోదైనట్లు, లాభసాటి వ్యాపారంగా భావించి, గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్నట్లు, అతనికి కుటుంబ సభ్యుల పేరున వివిధ ప్రాంతాల్లో స్థలాలను కొనుగోలు చేసినట్లు, సంపాదించిన అక్రమ ఆస్తుల విలువ రూ.1,97,62,965/- ఉంటుందని గుర్తించి, నిందితుడి అక్రమ ఆస్తులను ఎవరికీ విక్రయించకుండా చట్ట పరిధిలో ఫ్రీజ్ చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా నందపూర్ మండలం, బసుపుట్ గ్రామం, సోబాపుట్ వార్డుకు చెందిన పతి ఖిల అలియాస్ గురు (32 సం.లు)కు చెందిన గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి అక్రమ రవాణ చేస్తూ, వివిధ ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్నట్లు, వచ్చిన అక్రమ సంపాదనతో రూ.42,70,000/-ల విలువైన స్థిర, చరాస్థులను సంపాదించినట్లుగా గుర్తించి, వాటిని కూడా ఫ్రీజ్ చేసామన్నారు. గత రెండు సంవత్సరాల్లో జిల్లా పోలీసుశాఖ గంజాయి నియంత్రణకు విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ, గంజాయి అక్రమ రవాణకు కఠిన చర్యలు చేపట్టిందన్నారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడిన వారిపై 2024 సం.లో



83 కేసులు నమోదు చేసి, 268మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 30వాహనాలను, 2,157 కిలోల గంజాయి, 78 గ్రాముల నల్లమందు సీజ్ చేసామన్నారు. అదే విధంగా 2025 సం. లో ఇప్పటి వరకు 52 కేసులు నమోదు చేసి,155 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 346 కిలోల గంజాయి, 21 వాహనాలను సీజ్ చేసామన్నారు. ప్రజలందరూ చట్టాలను గౌరవిస్తూ, మాదక ద్రవ్యా రవాణ, అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగానికి దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ తరహా వ్యాపారాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అక్రమ వ్యాపారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తీవ్రంగా హెచ్చరించారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**అమ్మవారు పండుగకు ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలి**
**సమస్యలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు**
**ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ**
**శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వాహణ**
**ప్రత్యేకంగా పర్యవేక్షించనున్న పోలీసులు**
**ఎస్. ఐ సత్యన్నారాయణ**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో ఈ నెల 15,16,17,18 తేదీలలో నిర్వహించే పైడితల్లి అమ్మవారి పండుగ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ పోలీసుల ఆదేశాలను అనుసరించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ 15 ఏళ్ల తర్వాత నిర్వహించే ఈ పండుగకు పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటం తో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ,ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తారని అన్నారు. పోలీసుల ఆదేశాలను అనుసరించి ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు.అనంతరం పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ మాట్లాడుతూ పండుగకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని ఈ మేరకు చీలకపాలెం మీదుగా వచ్చేవారు లక్ష్మింపేట ,జోగాన్న పేట వెళ్ళవలసి వస్తే లోలుగు గ్రామం వద్ద ఎడుమ వైపుకు తిరిగి మూడు మర్రి చెట్లు మీదుగా ,రాజాం నుండి వచ్చే వారు జి సిగడాం వయా మధుపాం మీదుగా ఆయా గ్రామాలకు చెరుకోవాలన్నారు. పార్కింగ్ సదుపాయం కూడా ప్రతీ చోట ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొందూరు పట్టణంలోకి వచ్చే వారు అంబేద్కర్ జంక్షన్ వద్ద వాహనాల్ని పార్కింగ్ కి కేటాయించిన మార్కెట్ యార్డు,సిస్టం కాలేజ్ ,దేవాదాయ స్థలాలలో నిలిపివేయాలన్నారు. 16,17,18 తేదీలలో రాజాం , చిలకపాలెం ప్రధాన రహదారిపై న లారీ ,ట్రాక్టర్ వంటి భారీ వాహనాలు తిరగకూడదని ఆదేశించారు. పండుగ రీత్యా రద్దీ ఎక్కువ ఉండే నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. వీటితో పాటు పొందూరు కు చెందిన లోకల్ బాడిస్ తమ తమ వాహనాలను పోలీస్ స్టేషన్ వెనక ఉన్న ఖాళీ స్థలంలో 16 వ తేదిన పార్కింగ్ చేసుకోవాలని తద్వారా వీధులన్నీ ఖాళీగా ఉండి ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగదని సూచించారు. ఎవ్వరూ తమ తమ ఇంటి ముందు పండుగ సమయంలో వాహనాలను ఉంచరాదన్నారు. వీటితో పాటు పలుచోట్ల పార్కింగ్ కేటాయించడం జరిగిందని ,ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించి శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో సంకటహర చతుర్థి ప్రత్యేక పూజలు

రాయచూర్ భక్తుల విరాళం10.216 రూపాయలు



**గుంతకల్లు జూన్ 14 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు చెన్నకేశవ రాకేశ్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వక్సేన వినాయకుడికి సంకటహర చతుర్ద పురస్కరించుకొని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించ డం జరిగినది.రాయచూర్ నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో రావడం ఆలయ ధర్మకర్తలకు సి.రవికుమార్, ఎం.దత్తాత్రేయ వీరి కుటుంబ సభ్యులు స్వామి అమ్మవారి నిత్య సేవకు రూ: 5116 నిత్య అన్న ప్రసాద సేవకు 5216 రూపాయలు ఇవ్వడం జరిగినది.వారికి స్వామి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగినది.అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఇంతటి పవిత్రమైన రాతి దేవస్థానానికి మహా అద్భుత సంకల్పం తో ఈ ఆలయం నిర్మాణం చేసిన ఆదిదంపతు లు ధర్మకర్తలు పై ఒక చిన్న కవిత రూపంలో చెప్పాలని దైవమిస్తుంది.మానవ జన్మ ధనం నింగి ఇస్తుంది నీటి దనం నేల ఇస్తుంది పంటదనం గాలి ఇస్తుంది ప్రాణదనం మనం ఏమిస్తున్నాం సాటి మనిషికి మనం పంచదాము ఇంతటి దైవ సేవ అన్నదాన పుణ్య కార్యాన్ని శ్రీకారం చుట్టి మనకందించిన ఆలయ ధర్మకర్తలు తలారి శకుంతల మ్మ పరశురాముడు దంపతు లకు అందరూ కలిసి వచ్చి ఈ ధర్మ కార్యానికి చేయూతనిద్దాం మనందరం ఈ కార్యంలో భాగస్వాములు కావాలని చిరునవ్వుతో ఆనందంతో భక్తులు ముందుకు రావాలని అన్నారు.అనంతరం పరశురాముడు మాట్లాడుతూ ప్రతి ఒక్క భక్తుడు ప్రేమతో నగదు ధాన్య వస్తువు రూపేనా సహకారం అందిస్తున్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు సదా స్వామి అమ్మవారి పాద సేవలోనే ఉంటామని తెలియజేస్తూ అన్నం పరబ్రహ్మ స్వరూపం గా భావించి ప్రతి భక్తుడు ఆకలితో వెళ్లకుండా కడుపునిండా భోజనం చేసి వెళ్లాలని దైవ సంకల్పంతో నిత్య అన్న ప్రసాద వితరణ 864 వ రోజు ఈరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అన్నదాన సేవకులు భక్తులు మహిళలు పాల్గొనడం జరిగినది.

## సేవయే పరమధర్మం అని ఆచరిస్తున్న మోహన్ నాయుడుని సన్మానించిన మహనీయుల సంస్కరణ సేవా సమితి





**గుంతకల్లు జూన్ 14 (ప్రజా జ్యోతి):** అనాధ పిల్లల సంరక్షణే అయన దినచర్య పిల్లలే దేవుళ్లు వారే రేపటి భారత పౌరులు అనే ఆశయం తో గుంతకల్లు అనాధ,అరక్షిత శిశు సంరక్షణ సంస్థ లో వారికోసం దాదాపు 17 సంవత్సరాల నుండి తల్లి దండ్రుల లేని అనాధ పిల్లలకు కోసం నిర్విరామంగా పనిచేస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేసిన మోహన్ నాయుడు కి మహనీయుల సంస్మరణ సేవా సమితి ద్వారా సన్మానం చేయడం జరిగినది.మోహన్ నాయుడు సేవలు ఎంతో ఉన్నతమైనవి అని పేద అనాధ విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని మనసారా కోరుకుంటున్నాం అని వక్తలు తెలిపారు.మోహన్ నాయుడు మాట్లాడుతూ నేడు సమాజం లో ఎన్నోరకాల వ్యసనాలతో యువత చెడు మార్గంలో వెళ్ళడం,సంస్కృతి, సంప్రదాయం లను పాటించక పోవడం పట్ల మంచిది కాదని తెలిపారు.సన్మాన కార్యక్రమం లో మహనీయుల సంస్మరణ సేవాసమితి అధ్యక్షుడు డా. సందే మాధవరావు,సభ్యులు సుధా,శేఖర్,మస్తాన్,సుధాకర్ రావు, చంద్రమోహన్,రామ్మో హన్ పాల్గొన్నారు.

## బాపట్లలోనే కోర్టు భవన సముదాయం:

కలెక్టర్



**బాపట్ల జూన్ 14 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా కోర్టు భవన సముదాయాన్ని బాపట్ల పట్టణంలోనే నిర్మించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి వెల్లడించారు. శనివారం తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఇందిరానగర్ లోని 2.80 ఎకరాల స్థలాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఖాళీ భూములను ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించాలని సూచించారు. భూముల స్థితిగతులపై నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి అనువైన భూమిని తొందరగా ఖరారు చేయాలన్నది ఆయన ఉద్దేశమన్నారు. ప్రజలకు న్యాయసౌకర్యాలు సమీపంలోనే అందించాలనే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కోర్టు భవన భూముల పరిశీలన సందర్భంగా తహసిల్దార్ సలీమా, సర్వేయర్లు, వీఆర్వోలు తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

## అంగన్వాడి చిన్నారులకు పాఠశాలలో చేరేందుకు సర్టిఫికెట్లు అందిస్తున్న గుమ్మకోట గ్రామ సర్పంచ్

అప్పారావు. టి.డి.పి ప్రధాన కార్యదర్శి భీమరాజు




**అనంతగిరి జూన్.14 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్** అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ పరిధి అంగన్వాడి కేంద్రాలలో ఉంటు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు పాఠశాలలో చేరెందుకు గాను గుమ్మకోట గ్రామపంచాయతీ సర్పంచ్ అప్పారావు. టి.డి.పి ప్రధాన కార్యదర్శి భీమరాజులు కలిసి శనివారము నాడు గ్రామ సచివాలయంఅంగనవాడి కార్యకర్తల సమక్షంలో చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు కార్యక్రమంలో మహేష్ సోములు తదితరులు ఉన్నారు..

## అనంతగిరిలో వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్.ఐ శ్రీనివాస్.



**అనంతగిరి జూన్.14 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి ప్రధాన రహదారి వద్ద శనివారం నాడు అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పోలీస్ బృందంతో కలిసి ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు వాహనదారుడు కలిగి ఉండాలని లేని పక్షంలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని. మోటర్ బైక్లునడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనిఎస్సైశ్రీనివాస్ సూచించారు. ఎస్సై వెంటఏ.ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ దొంగల గుట్టు రట్టయ్యింది నలుగురు అరెస్ట్,

విలువైన బైకులు, బంగారు గొలుసు స్వాధీనం



**బాపట్ల జూన్ 14 (క్రైమ్) ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** జిల్లాలోని పలు ప్రాంతాల్లో బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని బాపట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు ఈ వివరాలు వెల్లడించారు.తనిఖీల సమయంలో అనుమానస్పదంగా కనిపించిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, వారు పలు చోట్ల బైకులు, మోటార్, బంగారు గొలుసులను దొంగిలించినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులు బాపట్ల, చీరాల, తెనాలి పరిధిలో మొత్తం ఏడు బైకులు, ఒక మోటారు, రెండు బంగారు గొలుసులు చోరీ చేసినట్టు వెల్లడించారు. ప్రస్తుతం మరో ఇద్దరు పరారీలో ఉన్నారు, వారికోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుల వద్ద నుండి దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కేసు ఛేదనలో చొరవ చూపిన పోలీసు బృందాన్ని ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.అరెస్టులో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ రామాంజనేయులు, సీఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్, ఉమెన్ ఎస్సై చంద్రావతి, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రావు, కానిస్టేబుళ్లు మనోజ్, శ్రీనివాసరావు, పోతురాజు, హెూంగార్డు కృష్ణ కిషోర్ల నిష్ఠాపూర్వక సేవలను ప్రశంసించారు.

# విప్లవవేగుచుక్క చేగువేరా 97వ జయంతి

## ప్రపంచ పోరాటాలకు చిహ్నం చేగువేరా

**నంద్యాల జిల్లా: బ్యూరో జూన్ 14(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల కార్యదర్శి ప్రదీప్ ల ఆధ్వర్యంలో చేగువేరా 97వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ హాజరై మాట్లాడుతూ....1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్శిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడం కోసం ఏ వైద్యం చేయగలం, ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే 1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్‌కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్‌గా చేరాడు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం అస్తమా వ్యాధిని సైతం లెక్కచేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు. 1959లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలు తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. అయితే తన కాలం కంటే ముందున్నవారు దార్శనికులు, అందరి అభిమానాన్నీ చూరగొన్నవారు అగ్రనాయకులు, సవాళ్లు సమరాల్లో ముందున్నవాళ్ళు సాహసికులు అంటారు. ఈ మూడింటికీ చేగువేరా అచ్చుగుద్దినట్టు సరిపోతాడు. అయినప్పటికీ నిరంతర సాహసికుడిగానే వెలుగొందుతుంటాడని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఎన్ని పదవులున్నప్పటికీ అన్నింటినీ వదిలేసి తను అత్యంత ఇష్టపడే స్నేహితుడు కాస్ట్రో, క్యూబా ప్రజలకూ 1965లో వీడ్కోలు పలికి ఎన్నో దేశాలు తిరిగాడు. సైనిక ప్రభుత్వం చేత ఎంతో ఘోరంగా పీడింపబడుతున్న బొలీవియా దేశ ప్రజలను విముక్తం చేసే బాధ్యతను భుజానికేసుకుని కమ్యూనిస్టు గెరిల్లా దళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. తన విప్లవ గెరిల్లా మేధస్సుతో పరిమితమైన యాభైమంది గెరిల్లాలతో 1800మంది కల్గిన బొలీవియా నియంత సైన్యాలను గడగడలాడించాడు. ఆ క్రమంలోనే దుర్మార్గమైన అమెరికా సి.ఐ.ఎ ఆయుధ సంపత్తంతా రంగంలోకి దిగి 1967 అక్టోబర్ 9న బొలీవియా పర్వతశ్రేణుల్లో నుంచి చేగువేరా పయనమై.. చే ప్రపంచమంతా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న ఆయన ఆలోచనను తట్టుకోలేక అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రపన్ని చే ను అంతమొందించారు. అయినా అమెరికాకు ఆశాభంగం తప్పలేదు. తత్ఫలితంగానే చేగువేరా నేల నలుదిక్కులా పయనించాడు. ప్రజల నరాల్లో చైతన్యమై ప్రవహించాడు. రగిలే అగ్నికణమయ్యాడు. చేగువేరా జీవిత చరిత్ర వందభాషల్లోకి అనువాదమైంది. లాటిన్ అమెరికా నుంచి యూరప్ ఖండం వరకు, ఆసియా ఖండం నుంచి ఆఫ్రికా ఖండం వరకు జరిగే ప్రతీ ఉద్యమ చిహ్నం చే రూపమే. యుద్ధం... యుద్ధం... అని ఊగిపోతున్న అనేకమందికి 1964లో ఐక్యరాజ్యసమితి సదస్సులో చే మాట్లాడిన మాటలు కనువిప్పు కల్గిస్తాయి. ఈ నేల మీద జరిగే ప్రతి యుద్ధం మాటున అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం, ప్రాద్బలం వుంటుంది. అది మామూలు సందర్భాల్లో చేసుకునే వ్యాపారం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ వ్యాపారం యుద్ధ సమయంలో చేసుకుంటుంది. సహజ వనరులు, దేశ సంపద దోపిడీ ఎక్కువగా జరుగుతుంది. ఫక్తు వ్యాపార దృష్టితోనే శ్వేతసౌధం యుద్ధాలను ప్రేరేపించి ఆయుధాలు అమ్ముకుంటోంది. ప్రపంచ దేశాలన్నింటా శాంతి సహజీవనం సాగించాలనే మార్క్సిస్టులుగా మేము ప్రపంచశాంతిని ప్రేమిస్తాం. అందుకే అమెరికా కుట్రల కవ్వింపు చర్యల్లో పడి మూడో ప్రపంచ



దేశాలు తమని మృత్యు కుహరంలోకి నెట్టుకోవద్దు..! అని చెప్పిన విషయాన్ని మన దేశ పౌరులతోపాటు పాలకులు కూడా గమనించాల్సిన అవసరం నేడున్నది. చావుకు ఎన్నడూ భయపడని మహోన్నత వ్యక్తిత్వం చేగువేరాది. చావునోట్లోకెళ్ళి చావునే చీల్చి చెండాడిన ధీరోదాత్తుడు. అందుకే ప్రపంచంలో ఎక్కడ పోరాటం జరుగుతుందో అక్కడ సమాజాన్ని మరింత ఎరుపెక్కించడం కోసం పోరాడి చనిపోవడమే అరుదైన గౌరవం అంటాడు. ఆ నేపథ్యంలోనే మార్క్స్ కోరిన అంతర్జాతీయ విప్లవకారుడు, ధిక్కార స్వరం జాషువా అన్న విశ్వనరుడు చేగువేరా..! అయ్యాడు. కాబట్టే చే ఇవాళ ప్రపంచ యువతకు ఐకాన్ అయ్యాడు. ఆడా మగా అన్న తేడాలేకుండా అందరి గుండెల్లో స్ఫూర్తి నింపుతున్నాడు.బి చే అంటే ఎవరో తెలియకుండానే ఫ్యాషన్‌గా స్వీకరించినోడు రేపైనా, ఆ పైనెప్పుడైనా చేగువేరా గురించి తెలుసుకో కుండా వుండలేడు. అలా తెలుసుకున్న నాడు, తెలుసుకున్నవారు ఇక మీదట వారిలా వుండలేరు. అన్యాయాన్ని అణుమాత్రం కూడా సహించలేని గుణం వారిని ఆవహిస్తుంది. వారు అనుక్షణం ప్రశ్నిస్తూ పయనిస్తుంటారు. మోకాళ్ళ మీద కూర్చొని వున్నవారు కూడా అబద్ధంపై, అన్యాయంపై నిటారుగా నిలబడి కలబడతారు. అలా చేసినప్పుడే వారు చేగువేరా మిత్రులవుతారని అన్నారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ,మధు, రమేష్, హుస్సేన్ మధు,ఖదీర్, అక్రమ్ మధుకుమార్,తాహిర్, ఉమర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు

## శాప్ డైరెక్టర్ గా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరిని మర్యాదపూర్వంగా కలిసిన... సర్పంచ్, గ్రామ ప్రజలు



**పోలవరం ప్రజాజ్యోతి న్యూస్ జూన్ 14** నూతనంగా రాష్ట్ర శాప్ డైరెక్టర్ గా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరి టిడిపి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన చేగొండపల్లి గ్రామస్తులు మరియు గ్రామ సర్పంచ్ మాస్టర్లు తదితరులు కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేగొండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తం ఇస్తూ జీవించండి పోయే ప్రాణాలు కాపాడండి:

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ – ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం



**గుంతకల్లు జూన్ 14 (ప్రజా జ్యోతి):**గుత్తి పట్టణంలోని శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ నందు జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గతం నుండి పలు ప్రాంతాలలో అనేక రక్తదాన శిబిరాలను విజయవంతం చేసిన గుత్తి పట్టణ సీఐ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ శివశంకర్ రెడ్ ఫ్లస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ షేక్షావలి ని మహబూబ్ పీరా,సాయి, మున్నా,నజీర్,, తదితరులను సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణం పోసే విధాతలని ఇలాంటి లాభంపేక్ష లేకుండా వారు అందిస్తున్న నిస్వార్థ సేవలు వెలకట్టలేని అలాంటి వారిని సత్కరించుకో వడం బాధ్యతగా భావించాల ని భవిష్యత్తులో కూడా రక్తం దొరక ప్రాణాలు కోల్పోకుండా మరింత మందికి రక్త సాయం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ ఎస్సై ఆశ బేగం, హెడ్ కానిస్టేబుల్ రమేష్ నాయక్, కానిస్టేబుల్ భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ ఒకటే సరైన మార్గం

ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ జూన్ 14 (ప్రజాజ్యోతి న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 లో భాగంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ గారి అధ్యక్షతన మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి గారి పర్యవేక్షణలో ఈరోజు ఎస్ బి వి ఆర్ కళాశాల ప్రాంగణంలో యోగ శిక్షకులు నందగోపాల్, అమర్నాథ్ రెడ్డి గారిచే యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలందరూ సామాజిక బాధ్యతగా ,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దానికి యోగ ఒకటే సరైన మార్గమని ఈనెల 21న జరుగు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొంతమంది బద్వేల్ స్థానిక క్రీడా యువకులు ఆర్డిఓ గారిని కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సార్ మాకు బద్వేల్ లో ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఉన్న ఆర్డీవో కచ్చితంగా మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు మీరు వచ్చారు మీరైనా ఒక మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో తప్పకుండా పై అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ , రెవెన్యూ, పోలీసు మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ఇతర డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు ,ఎస్.బి.వి.ఆర్ కళాశాల సిబ్బంది , ఎస్.బి.వి ఆర్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఉపయుక్తం

తాంగ్ర సాంబశివరావు



**బాపట్ల జూన్ 14(ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం శనివారం .జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని ఎంపీటీసీ మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంగ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. గ్రామ సభలో మాట్లాడుతూ పనిదినాల సంఖ్య పెరగడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధుల మంజూరుకు మార్గం సుగమమవుతుందన్నారు. అర్హులైన వారు జాబ్ కార్డు కోసం వెంటనే దరఖాస్తు చేయాలన్నారు. వార్షిక సామాజిక తనికీలలో లోటుపాట్లు తెలుసుకుని సరి అధికారులు మహేష్, శివయ్యల సేవలను అభినందించారు.ఈ గ్రామ సభ లో సెక్రటరీ పి. వేంకటేశ్వరరావు, టీడీపీ జనసేన నేతలు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాతలు - ప్రాణదాతలు

ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు జూన్ 14 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ మరియు రక్తదాత ల సంస్థల సంయుక్త ఆధ్వర్యం లో ప్రెసిడెంట్ గులాం మహమ్మద్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రెడ్ డ్రాప్ గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్,డాక్టర్స్ జయవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ప్రజ్ఞ పవిత్ర, మల్లికార్జు న,దెర్మటాలజీ ఆల్మస్, మరియు హాస్పిటల్ డౌలప్మెం ట్ సభ్యులు వెంకటేష్,పాల్గొని రక్తదాతల గురించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం యొక్క విశిష్టత గురించి తెలిచేసారు. రక్తం ఏ ఫ్యాక్టరీలో తయారు చేసేది కాదు కేవలం మనిషికి మనిషే మంచి మనసుతో సహాయం చేసుకోవాలి అని. రక్తదాన పితామహుడు రక్త గ్రూపులు కనుగొన్న శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టీనర్ జన్మదినా న్ని పురస్కరించుకొని ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటారని సూచించా రు.ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రజ్ఞ పవిత్ర, మరియు రెడ్ డ్రాప్ సభ్యులు ఫౌండర్ రెహమాన్ 135 వసారి, ప్రెసిడెంట్ గులాం మహమ్మద్ 48వసారి,టంగుటూరి రోషన్ 19 వ



సారి,జాకీర్ హుస్సేన్ 9 వ సారి,మనోహర్ 5 వసారి. రక్తదానం చేసారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అఖిలభారత చిరంజీవి యువత సీనియర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు గోపి, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ రంజాన్,ప్రాణదాత సేవా సమితి తిప్పన్న,భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్, మరియు మరి కొంతమంది రక్తదాతలను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాణదాత సభ్యుడు హనుమంతు,రెడ్ డ్రాప్ ప్రధాన కార్యదర్శి షఫీ సభ్యుడు సయ్యద్ మహమ్మద్ రఫిక్, మరియు మైత్రి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ మరియు భారతి రెడ్డి మహిళా లోకానికి వెంటనే క్షమాపణ చెప్పాలి




## సాక్షి టీవీని బ్యాన్ చెయ్యాలి నంద్యాల నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం డిమాండ్

**నంద్యాల జిల్లా: బ్యూరో జూన్ 14(ప్రజా జ్యోతి)** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలుగు మహిళా విభాగం నాయకురాలు కౌన్సిలర్లు జైనాబి , శ్రీదేవి , నాయకురాలు జ్యోతి రాయల్ , పావని మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు జరిగిన అవమానాలను గుర్తు చేస్తూ వైసీపీ హయాంలో మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ నిమ్మకు నీరెత్తినట్లు నిశ్శబ్దంగా ఉన్న జగన్ రెడ్డి నేడు ప్రతిపక్షంలో ఉంటూ తన పార్టీ నేతలతో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని. ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం జగన్ మోహన్ రెడ్డి అని నిలాదిస్తూ జగన్ మహిళలను అణగదొక్కే ధోరణిని ఖండిస్తూ జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదన్న విషయం రాష్ట్ర ప్రజలకు విధితమే అని , మహిళల పట్ల ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేతలను మందలించకుండా వారిని ప్రోత్సహిస్తూ ఉండడం అత్యంత హేయమైన చర్య అని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లికి , చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్ర మహిళా లోకానికి ఏం న్యాయం చేస్తాడని మరోసారి తెలుగు మహిళా విభాగం నేతలు ఖండించారు. సాక్షి టీవీ డిబేట్ ఛానల్లో అమరావతి మహిళలపై కించపరిచే విధంగా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాస్ మరియు కృష్ణం రాజు లపై వేటు వెయ్యకుండా వారిని ఇంకా వెనకేసుకొస్తున్న జగన్మోహన్ రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో ప్రజల అర్థం చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం పై అసత్య విష ప్రచారాలు చేసిన ప్రజల మన్ననలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. కావున, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మరియు సాక్షి టీవీ అధినేత భారతి రెడ్డి గారు తక్షణమే క్షమాపణ చెప్పి సాక్షి టీవీని బ్యాన్ చేయాలంటూ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల మహిళా విభాగం నేతలు పద్మావతి , జ్యోస్న , భారతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనంపైఅరకు ఎమ్మెల్యే ఆరోపణ సరికాదు.

అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హితవు



**అనంతగిరి జూన్. 14 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒకటైన తల్లికి వందనం పథకం దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని పథకం ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తల్లికి వందనం పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయమని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సమరెడ్డి గురువులు. మాజీ జెడ్పిటిసి. సో వేరి సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షులు. మండల క్లస్టర్ ఇన్చార్జి బాబి తదితరులు శనివారము నాడు అనంతగిరిలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సంతోషం వ్యక్తం వ్యక్తంచేసి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతురాష్ట్రంలో అన్ని వర్గాల పిల్లలకు తల్లికి వందనం పథకము యొక్క డబ్బులు తల్లుల ఖాతాలో జమ కావడంతో నేడు తల్లిదండ్రులు ఆనందముతో సంబరపడుతున్నారని.గత వైయస్సార్ ప్రభుత్వం అమ్మ ఒడిపథకం ద్వారా ఒక పిల్లవానికే డబ్బులు ఇస్తే.ఈరోజు చంద్రబాబు నాయుడు ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు డబ్బులు పంపిణీ చేయడం శు భ పరిణయమని నాయకులు కొనియాడారు. అలాంటిది అరకు నియోజకవర్గం వై.ఎస్.ఆర్ పార్టీ ఎమ్మెల్యే రేగ మత్స్య లింగం తల్లికి వందనం పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని నాయకులు ఇతవు పలికారు. వైయస్సార్ ప్రభుత్వంలో దోపిడి రాజ్యం తప్ప అభివృద్ధి రాజ్యం లేదని. కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని నాయకులు అన్నారు.

# గుంతకల్లులో పుస్తకాల పేరిట లక్షల వ్యాపారం చేస్తున్న భాష్యం విద్యా సంస్థలు

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయలు దండుకుంటున్న భాష్యం విద్యాసంస్థలపై కన్నెత్తి చూడని జిల్లా విద్యాశాఖ అధికారులు**

**పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వ్యాపారం చేస్తున్న భాష్యం విద్యా సంస్థల యాజమాన్యులు**

**వైఎస్ఆర్ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల వద్ద ధర్నా**

**గుంతకల్లు జూన్ 14 (ప్రజా జ్యోతి):** పుస్తకాల పేరిట లక్షల వ్యాపారం చేస్తూ,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయలు దండుకుంటున్న భాష్యం విద్యాసంస్థలపై కన్నెత్తి చూడని జిల్లా విద్యాశాఖ అధికారులు అని,పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వ్యాపారం చేస్తున్న భాష్యం విద్యా సంస్థల యాజమాన్య లుపై చర్యలు తీసుకోవాలని శనివారం వైఎస్ఆర్ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్నటువంటి భాష్యం విద్యా సంస్థల ఎదుట ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్ నాయక్,అధ్యక్షులు అక్షయ్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో భాష్యం విద్యా సంస్థలు చేస్తున్న విద్యా దోపిడీ విద్యా మాఫియా పై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతూ వేల రూపాయలు వ్యాపారం చేస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రని మండిపడ్డారు.పట్టణంలో వివిధ కోర్సులు అనుమతి లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు, ఈ ఫీజుల దోపిడి మీద జిల్లా డీఈవో ఇంతవరకు ఏం మాత్రం స్పందించలేదని మండిపడ్డారు.ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 15వేల రూపాయల నుంచి 22వేల రూపాయల వరకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు.జిల్లాలో రాష్ట్రంలో వచ్చేటువంటి ర్యాంకులను జిల్లాలో వచ్చినట్లు తప్పుడు ప్రచార ఫ్లెక్సీలు వేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలో విద్యాసంస్థలకు క్రీడా మైదానం లేకపోయినప్ప టికీ, విద్యార్థులను క్రీడల వైపు వెళ్లకుండా యంత్రాల్లాగా తయారు చేస్తున్నారని మండిపడ్డారు.జిల్లా విద్యాశాఖ మంత్రి గుంతకల్లు పట్టణం భాష్యం విద్యా సమస్యలు చేస్తున్న విద్యా దోపిడీ విద్య మాఫియా పై స్పందించాలని పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడి అరికట్టకపోతే త్వరలో రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు కలిసి జిల్లా విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేయవలసి వస్తుందని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఎస్ యు నాయకులు వాల్మీకి సాయి,మణికంఠ,పవన్, ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శ్యాంసుందర్ లోకేష్, అబ్దుల్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు స్రవంత్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్సు రద్దు కొత్త మద్యం షాపుకు దరఖాస్తుల ఆహ్వానం

**బాపట్ల జూన్ 13 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** లైసెన్సు ఫీజు చెల్లించకపోవడం వల్ల సంతమాగులూరు మండలంలోని మద్యం దుకాణం చీశీ.దీూా 98) లైసెన్సును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ జారీ చేసిన జతీ.చీశీ.2906/2024/జూజు/జు3, తేది:12.06.2025 ఉత్తర్వుల ఆధారంగా, బాపట్ల జిల్లా కలెక్టర్ జారీ చేసిన గెజెట్ నం.33/2025 ప్రకారం షాపు నూతన లైసెన్సు మంజూరుకు దరఖాస్తులు కోరుతున్నారు. ఆసక్తి కలిగిన వారు 13.06.2025 నుండి 19.06.2025 సాయంత్రం 5 గంటల లోగా అద్దంకి, బాపట్ల, రేపల్లె, వేమూరు, నగరం, చీరాల, పరుచూరు ఎక్సైజ్ స్టేషన్లలో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు. డ్రా ప్రక్రియ 21.06.2025 ఉదయం 8:00గం.లకు బాపట్ల కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి (ఇంఛార్జి) బి. వెంకటేశ్వర్లు

## ప్రత్తిపాడు నియోజకవర్గం

**మురళీ రాజును కలిసిన ఒమ్మంగి గ్రామ వైసీపీ నాయకులు**



**కాకినాడ జూన్ 14 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజుని ఆయన ధర్మవరం నివాసంలో ఒమ్మంగి గ్రామ వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గంటా గంగబాబు, ముమ్మిడి వీరబాబు, తోలేటి శేఖర్, దార్లంక వెంకన్నబాబు, మిత్తిన వీరబాబు, గంటా బుజ్జి, అజ్జంపూడి రాజబాబు, రామిశెట్టి దొరబాబు, శైలు నాగేశ్వరరావు, రాయుడు సునీల్, ఉలిశెట్టి బుజ్జి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా మురళీకృష్ణం రాజు పిలుపునిచ్చారు.

## విమాన ప్రమాదం మృతులకు ఘన నివాళి

**అన్నవరం వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



**అన్నవరం జూన్ 14 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన దుర్మరణకర విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలనే ఉద్దేశంతో, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నవరం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ర్యాలీ అన్నవరం పెద్ద రావిచెట్టు సెంటర్ వద్ద గల అంబేద్కర్ కూడలి నుండి ప్రారంభమై, మార్కెట్ లో గల మహాత్మా గాంధీ విగ్రహం వరకు శాంతియుతంగా సాగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలనే ఆకాంక్షతో రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా మాట్లాడుతూ, "ఈ ఘటన ఎంతో విషాదకరమైనది. మృతుల కుటుంబాలకు మనఃపూర్వక సానుభూతి తెలుపుతున్నాం" అని తెలిపారు. అలాగే, పబ్లిసిటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు సరమర్ల మధుబాబు మాట్లాడుతూ, "ఈ ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , బలువు హరిబాబు, బత్తుల రవి కుమార్, బొబ్బరాడసత్య వర. ప్రసాద్, రాయి శ్రీనివాస్, వార్డు సభ్యులు సింగంపల్లి రాము, కొండి సూరిబాబు, కాంద్రకోట రాజు తదితర వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద మృతులకు నివాళులు తెలుపుతూ కొవ్వొత్తులతో ర్యాలీ






**పాతపట్నం జూన్ 14 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం మండల కేంద్రంలో డా" రేగేటి షణ్ముఖరావు ఆధ్వర్యంలో శనివారం నాడు ఆల్ ఆంధ్ర రోడ్డు కూడలి నుంచి పాతపట్నం బస్ స్టాండ్ వరకు దాదాపు 100 మందితో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ప్రయాణికులు మృతి చెందడం బాధాకరమని బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. వారందరి పవిత్ర ఆత్మలకు శాంతి సద్గదులు కలగాలని ప్రార్ధనలు చేస్తున్నామని,ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు పలువురు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగులు,పాతపట్నం ప్రజలు పాల్గొన్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రతీ ఒక్కరూ తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలి**

**ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్:** ప్రస్తుత దైనందిన జీవితంలో యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కలుషిత వాతావరణంలో ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. ఈ నెల 21 న విశాఖలో జరగబోవు యోగా కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వర్ రావు పాల్గొనున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనిబఃఖార్యక్రమన్ని జయప్రదం చేసి ,మన ఆరోగ్యం మన పరిసరాలను ఆరోగ్యంగా ఉంచుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చంద్రశేఖర్ , వార్డ్ నెంబర్లు మజ్జి వెంకటరమణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# ఇన్నేళ్లకు తీరనున్న కనపలవాని గెడ్డ బాధలు

**చురుగ్గా కొనసాగుతున్న కనపలవాని గెడ్డ వంతెన నిర్మాణ పనులు**

**ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవతో ముమ్మరంగా సాగుతున్న వంతెన నిర్మాణ పనులు..**



**ఎల్.ఎన్.పేట, జూన్ 14,జ్యోతి న్యూస్..** ఎల్.ఎన్.పేట మండలం తురకపేట గ్రామం సమీపంలో కనపలవాని గెడ్డ పై వంతెన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. కనపలవాని గెడ్డ వద్ద ఉన్న వంతెన లోతట్టుగా ఉండటంతో వరద నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది.ఈ సమస్యను గుర్తించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.67 లక్షల నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం వంతెన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## అభ్యాగులకు అన్నవితరణ కార్యక్రమం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం మెట్టక్కివలస కు చెందిన పట్నాన గౌరీ శంకర్ ,రమణి దంపతుల వారి కుమారుడు బాలాజీ ఇటీవల విడుదల అయిన 10 వ తరగతి పరీక్షల్లో ఏ గ్రేడ్ మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ మేరకు తమ కుమారుడు ఉత్తమ మార్కులు సాధించినందుకు గాను 35 మందికి అన్న సమర్పణ , మజ్జిగ బాటిల్స్ ,వీరితో పాటు దుర్గా మాత అన్న పూర్ణేశ్వరీ దేవి కమిటీ సభ్యులు వారు 500 వ రోజు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

## రాజాన వెంకటరావు కుటుంబానికి పరామర్శించిన డా..రేగేటి షణ్ముఖరావు..



**పాతపట్నం జూన్ 14 ప్రజాజ్యోతి న్యూస్** ఇటీవల పాతపట్నం గ్రామం ఎగువ కంద్రవీదిలో నివాసముంటున్న రాజాన వెంకటరావు ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న రేగటి షణ్ముఖరావు, ఆ కుటుంబ సభ్యులను కలసి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిప ఓదార్చారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీకు ఎలాంటి అవసరం వచ్చినా తాను ఉన్నానని భరోసా కల్పించారు. అనంతరం మరణించిన వెంకట్రావు చిత్ర పటానికి పూలు అర్పించి, ఆయన పవిత్ర ఆత్మకు ఆత్మ శాంతి చేకూరాలని జ్యోతి వెలిగించారు. ఈ కార్యక్రమంలో, విద్య బోధకులు రామారావు, సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ స్వామి, ఎగువ కంద్ర వీధి నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శ్రీ కూర్మ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో దురుద్దేశం లేదు.

**ఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడుతున్నాం..**

**జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపిఎస్...**



**శ్రీకాకుళం జూన్ 14 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం అంతకాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ కూర్మ గ్రామంలో మంగళవారం (10.06.2025) రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఎటువంటి దురుద్దేశం లేదు అని, ఈ ఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టడం జరుగుతుంది అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ తెలిపారు. హిరమండలం పరిధిలో గల సనాతన ఆధ్యాత్మిక కేంద్రం శ్రీకూర్మం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనలో వ్యక్తిగతంగా, అల్లరి మూకలు ప్రమేయం లేదు అని, కూర్మ గ్రామ సభ్యులు ప్రతిరోజు దీపాలు వెలిగించి పూజ చేసుకున్న అనంతరం దీపాలు ఆర్పి వేసి వెళ్లి పోతాము అని చెప్పినప్పటికీ ఏదైనా దీపం పొరపాటున పూర్తిగా ఆగకపోయి ఉన్నట్లయితే దాని వలన ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రస్తుతానికి భావిస్తూ ఉన్నాము అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే ప్రమాద స్థలంలో భౌతిక ఆధారాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ విజయవాడకు పరీక్షలు నిమిత్తం పంపించడం జరిగిందని, సాంకేతిక ఆధారాలు బట్టి అన్ని కోణాల్లో ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా ఘటనకు దీపాల వలన జరిగిన అగ్ని ప్రమాదమే ప్రధాన కారణమని, అవాస్తవాలు వదంతులు ప్రజలు ఎవరూ నమ్మవద్దని, అవాస్తవాలు ప్రచారం చేసిన వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బాపట్లలో ర్యాలీ




**బాపట్ల జూన్ 14 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. నర్సింగ్ సూపరింటెండెంట్ వరలక్ష్మి ఆధ్వర్యంలో హాస్పటల్ నుండి పాత బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం అనేది ఒక గొప్ప వరం లాంటిది. రోడ్డు ప్రమాదాలు, గర్భిణుల రక్తహీనత వంటి పరిస్థితుల్లో ఎన్నో ప్రాణాలు రక్తం అందకే కోల్పోతున్నాం. ప్రతి ఒక్కరూ మానవతా విలువలతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడే భాగ్యం పొందవచ్చు అని పేర్కొన్నారు.ఇంకా ఆమె మాట్లాడుతూ, హీరోలు అనేది రాజకీయ నాయకులు లేదా సినిమాలు తీసేవారు కాదు. నిజమైన హీరోలు రక్తదానం చేసే వారు" అని పేర్కొనడం గమనార్హం.ఈ కార్యక్రమంలో హాస్పటల్ నర్సులు, యాజమాన్యం మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఐస్ క్రీం తినడం వల్ల శరీరం నిజంగానే చల్లబడుతుందా?

ఐస్ క్రీం అంటే చాలా మందికి ఇష్టం.. దీనిని అన్ని వేళలా తినడానికి ఇష్టపడతారు.. ముఖ్యంగా వేసవిలో, చల్లటి పదార్థాలు తినాలని అనిపిస్తుంది. ఈ సీజన్‌లో ప్రజలు ఐస్ క్రీం ఎక్కువగా తీసుకుంటారు.. దాని నుంచి చల్లదనాన్ని పొందుతారు. కానీ ఐస్ క్రీం తినడం నిజంగా శరీరాన్ని చల్లబరుస్తుందా? ఐస్ క్రీం అంటే చాలా మందికి ఇష్టం.. దీనిని అన్ని వేళలా తినడానికి ఇష్టపడతారు.. ముఖ్యంగా వేసవిలో, చల్లటి పదార్థాలు తినాలని అనిపిస్తుంది. ఈ సీజన్‌లో ప్రజలు ఐస్ క్రీం ఎక్కువగా తీసుకుంటారు.. దాని నుంచి చల్లదనాన్ని పొందుతారు. కానీ ఐస్ క్రీం తినడం నిజంగా శరీరాన్ని చల్లబరుస్తుందా? లేదా ఇది కేవలం రుచి – మనసుకు సంతృప్తి కలిగించే విషయమా? తరచూ చాలా మందికి ఈ ప్రశ్నకు తలెత్తుతుంది.. ఈ దీనిపై నిపుణులు ఏం చెబుతున్నారు..? వైద్య శాస్త్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తుంది.. ఐస్ క్రీం తినడం శరీరంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది..? ఈ ఆసక్తికర విషయాలను తెలుసుకోండి.. మనం ఐస్ క్రీం తిన్న వెంటనే నోటి లోపల దాని చల్లని ఉష్ణోగ్రతను అనుభవిస్తాము. దీనివల్ల నాలుక – నోటి నరాలు చల్లగా అనిపిస్తాయి. దీని ప్రభావం మెదడుకు చేరుకుంటుంది.. మెదడు మన శరీరం అంతటా ఈ చల్లదనాన్ని అనుభూతి చెందేలా చేస్తుంది. అందుకే మనం ఐస్ క్రీం తిన్న వెంటనే చల్లగా అనిపిస్తుంది. మౌంట్ సెయింట్ విన్సెంట్ విశ్వవిద్యాలయం ప్రకారం.. ఐస్ క్రీం నోటికి, గొంతుకు చల్లదనాన్ని మాత్రమే అందిస్తుంది. శరీరం లోపల దాని ప్రభావం భిన్నంగా ఉంటుంది. వాస్తవానికి, ఐస్ క్రీంలో అధిక మొత్తంలో చక్కెర – కొవ్వు ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. ఐస్ క్రీం చల్లదనం కారణంగా, శరీరం జీవక్రియ ప్రక్రియ కొంచెం నెమ్మదిస్తుంది.. కానీ కొంత సమయం తర్వాత శరీరం దానిని వేడి చేయడానికి తన పనిని వేగవంతం చేస్తుంది. అంటే, మీరు కొద్దిసేపు చల్లగా అనిపించవచ్చు.. కానీ తరువాత శరీరం మరింత వేడిని ఉత్పత్తి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేసవిలో శరీరం చల్లదనాన్ని కోరుకుంటుంది. చల్లటి పదార్థాలు తినడం – త్రాగడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది, కాబట్టి ఐస్ క్రీం కోసం డిమాండ్ పెరుగుతుంది. మనస్తత్వవేత్త డాక్టర్ ఎకె కుమార్ దీనిని ఇంద్రియ ఉపశమనం అని పిలుస్తారని తెలిపారు. అంటే శరీరం లోపలి నుండి చాలా చల్లగా లేకపోయినా, ఐస్ క్రీం తినడం మనసుకు ఉపశమనం ఇస్తుంది.. అందుకే వేసవిలో మనం ఐస్ క్రీం ఎక్కువగా తినడానికి ఇష్టపడతాము.

# అరటి పండు తిన్నాక తొక్క పడేస్తున్నారా?



అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు. చాలా మంది అరటిపండ్లతో వివిధ రకాల రుచికరమైన డిజర్ట్స్ కూడా చేస్తారు. కానీ అరటిపండ్లు మాత్రమే కాదు, అరటి తొక్కలు కూడా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా? అవును, అరటిపండు తిని తొక్క పడేసే ముందు, మీరీ విషయం తప్పక తెలుసుకోవాలి. దాదాపు అందరూ అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు. చాలా మంది అరటిపండ్లతో వివిధ రకాల రుచికరమైన డిజర్ట్స్ కూడా చేస్తారు. కానీ అరటిపండ్లు మాత్రమే కాదు, అరటి తొక్కలు కూడా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా? అవును, అరటిపండు తిని తొక్క పడేసే ముందు, మీరీ విషయం తప్పక తెలుసుకోవాలి. అరటిపండ్ల తొక్కల వల్ల కలిగే వివిధ ఉపయోగాలు మీ రోజువారీ జీవితంలో బోలెడంత డబ్బును కూడా ఆదా చేస్తుంది. నిజానికి, అరటిపండ్లు మాత్రమే కాదు.. అరటి తొక్కలు కూడా మన చర్మానికి చాలా మేలు చేస్తాయి. డ్రై చర్మ సమస్యలతో బాధపడేవారు రాత్రి పడుకునే ముందు అరటి తొక్కలను ముఖంపై రుద్దడం ప్రయోజనకరంంగా ఉంటుంది. ఇలా ఏడు రోజులు చేస్తే, చర్మం కాంతివంతంగా మారడం పక్కా. ఇక పగిలిన పెదవులతో బాధపడేవారు రాత్రి పడుకునే ముందు అరటిపండు తొక్కను పెదవులపై రుద్దాలి. దీనివల్ల పెదవులు మెరుస్తూ అందంగా మారుతాయి. ఇక సమస్య కూడా పరిష్కారమవుతుంది. బాల్కనీలో ఉంచిన మొక్కల ఆకులు తరచుగా మురికిగా మారుతుంటాయి. కానీ ఆకులను ఎక్కువ నీటితో శుభ్రం చేయడం వల్ల మొక్కకు హాని కలుగుతుంది. కాబట్టి మొక్క ఆకులను శుభ్రం చేయడానికి అరటి తొక్కలను ఉపయోగించవచ్చు. దంతాలు రోజురోజుకూ పసుపు రంగులోకి మారుతున్నాయా? అయితే దంతాలను తెల్లగా ఉంచుకోవడానికి అరటి తొక్కకు మించిన ప్రత్యామ్నాయం మరొకరటి లేదంటే అతిశయోక్తి కాదు. మీ దంతాలను శుభ్రం చేసుకోవడానికి టూత్‌పేస్ట్ కంటే అరటి తొక్క చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది. రాత్రి పడుకునే ముందు అరటి తొక్కతో పళ్ళు తోముకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల దంతాలు తెల్లగా మారడం కేవలం వారం రోజుల్లోనే గమనిస్తారు.

# ప్రశాంతమైన గాఢనిద్రను పొందాలంటే..



ప్రశాంతమైన గాఢ నిద్ర, ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందడానికి ఉదయం వ్యాయామం చేయాలి. నిద్రపోయే ప్రదేశం ప్రశాంతంగా, ఎలాంటి శబ్దాలు లేకుండా చీకటిగా ఉండేలా చూసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం కొంత సమయం కేటాయించి క్రమం తప్పకుండా ధ్యానం చేస్తే నిద్రలేమి సమస్య నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయి. ప్రతి ఒక్కరికి నిద్ర చాలా ముఖ్యమైనది. రాత్రిపూట తగినంత నిద్ర ఉంటేనే ఆ మర్నాడు మంచి శక్తితో మేల్కొని రోజంతా చురుగ్గా ఉంటారు. కానీ,నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది నిద్రలేమి సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. నిద్రకోసం వారు ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారు. వైద్యుల సలహా మేరకు కొందరు మందులు కూడా వాడుతుంటారు. కానీ, ఇవేవీ లేకుండా ప్రశాంతమైన నిద్రను పొందాలనుకుంటే.. కొన్ని సింపుల్ టిప్స్ పాటించవచ్చు అంటున్నారు నిపుణులు. ప్రశాంతమైన నిద్రకోసం ముఖ్యంగా రాత్రి సమయంలో అతిగా భోజనం చేయకూడదు అంటున్నారు నిపుణులు. బదులుగా సులువుగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు.. నిద్రకు రెండు గంటల ముందే రాత్రి భోజనాన్ని ముగించాలని సూచిస్తున్నారు. టీవీ, ఫోన్, ల్యాప్ టాప్ వంటి వాటితో రాత్రి వేళ ఎక్కువ సమయం గడపకూడదు..ఇలా చేయటం వలన ఫోన్ నుంచి విడుదలయ్యే నీలి రంగు కాంతి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నిద్రకు సిద్ధమయ్యే ముందు గ్లాసు గోరువెచ్చని పాలు తాగడం కూడా మంచిది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ శరీరంలో నిద్రకు అవసరమైన మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీని వల్ల చక్కగా నిద్రపడుతుంది. రాత్రి సమయంలో టీ, కాఫీ, కూల్ డ్రింక్స్, కేక్స్ తీసుకోకూడదు. వీటిలో ఉండే షుగర్, కెఫిన్లు నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. రోజువారీ వ్యాయామం ద్వారా నిద్రలేమి లక్షణాలను నియంత్రించవచ్చు. రోజూ తగినంత వ్యాయామం చాలా ముఖ్యం. ప్రశాంతమైన గాఢ నిద్ర, ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందడానికి ఉదయం వ్యాయామం చేయాలి. నిద్రపోయే ప్రదేశం ప్రశాంతంగా, ఎలాంటి శబ్దాలు లేకుండా చీకటిగా ఉండేలా చూసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం కొంత సమయం కేటాయించి క్రమం తప్పకుండా ధ్యానం చేస్తే నిద్రలేమి సమస్య నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయి.



# ఈ మొక్క ఇంట్లో పెంచితే పైసలు మస్తుగా వస్తాయి!

ఇంట్లో శాంతి, సంపద ఉండాలంటే వాస్తు ప్రకారం కొన్ని మొక్కలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అలాంటి మొక్కల్లో మందార ఒకటి. ఇది అందమైన పూల మొక్క మాత్రమే కాదు.. లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైనదిగా భావిస్తారు. ఈ మొక్కను సరైన దిశలో నాటి బాగా చూసుకుంటే ఇంట్లో ధనం పెరుగుతుందని నమ్మకం. వాస్తు నిపుణులు చెప్పినట్లు మందార పువ్వుకు దైవశక్తిని ఆకర్షించే శక్తి ఉంటుంది. ఈ మొక్కను పెంచడం వల్ల ఇంట్లో ఉండే దోషాలు పోతాయని నమ్మకం. ముఖ్యంగా ఈ మొక్కను తూర్పు లేదా ఉత్తర దిశలో పెంచితే మంచిదని చెబుతారు. ఈ రెండు దిశలు అదృష్టాన్ని ఆకర్షిస్తాయని వాస్తులో భావిస్తారు. మందార పూలు సాధారణంగా పల్లెటూళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇప్పటికీ చాలా పల్లెటూరి ఇళ్లలో ఇవి నెమ్మదిగా పెరుగుతూ.. ఇంటిని శుభంగా ఉంచే మంచి చిహ్నంగా ఉన్నాయి. ఈ మొక్కను ఇంట్లో పెంచడం వల్ల లక్ష్మీ కటాక్షం లభిస్తుందని నమ్ముతారు. అయితే మొక్క ఎండిపోకుండా తరచుగా నీరు పోస్తూ జాగ్రత్తగా పెంచాలి. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు.. అప్పుల్లో కూరుకుపోయిన వారు ఈ మందార మొక్కను ఇంట్లో పెంచితే దోషాలు తగ్గుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా శుక్రవారం రోజున మీ ఇంట్లో డబ్బు నిల్వ చేసే చోట మందార పూలను ఉంచి.. గణపతిని దుర్గాదేవిని ధ్యానిస్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం. ఈ పనిని 7 రోజులపాటు రోజూ చేస్తే డబ్బు సమస్యలు దూరమవుతాయట.కుటుంబ సంబంధాల్లో గొడవలు, తారసాలు జరుగుతున్నప్పుడు బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి మందార పువ్వుతో ఒక పరిష్కారం ఉంది. మీరు నిద్రపోయేటప్పుడు తల కింద పెట్టుకునే దిండు కింద ఈ పువ్వును ఉంచి నిద్రపోండి. ఇది మనసును ప్రశాంతంగా ఉంచి సంబంధాలను మెరుగుపరుస్తుందని నమ్మకం.ఇంట్లో శాంతి కోరే వారు రాత్రివేళ రాగి గిన్నెలో నీటితో కలిపి మందార పూలను ఉంచి.. సూర్యోదయం సమయంలో సూర్యుడికి పూజ చేసి ఆ నీటిని ఇంటి చుట్టూ చల్లుకోవచ్చు. ఇది శుభాన్ని పెంచి, చెడు శక్తులను తొలగించడానికి సహాయపడుతుంది. ఈ విధంగా వాస్తు ప్రకారం మందార మొక్క ఇంట్లో ఉండటం వల్ల ఆధ్యాత్మిక శక్తిని కలగజేయడమే కాకుండా.. డబ్బుకు సంబంధించిన ఇబ్బందులను తగ్గించే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. మన ఇంట్లో పచ్చదనం, అందం, మంచి వాతావరణాన్ని తీసుకురావడంలో ఈ మొక్క ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# బిజినెస్

## సన్ ఫార్మాకు కొత్త ఎండీ.. టాప్ మేనేజ్‌మెంట్‌లో మార్పులు



ఔషధ రంగ దిగ్గజం సన్ ఫార్మా టాప్ మేనేజ్‌మెంట్‌లో మార్పులు, చేర్పులు చేపట్టింది. ఇందులో భాగంగా కీర్తి గనోర్కర్ కంపెనీ ఎండీగా పదోన్నతి పొందారు. దిలీప్ సంఘ్వీ స్థానంలో సెప్టెంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు చేపడతారు. ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా సంఘ్వీ కొనసాగుతారు. నార్త్ అమెరికా విభాగం ప్రెసిడెంట్, సీఈవో అభయ్ గాంధీ తప్పుకోనుండటంతో ఆయన స్థానంలో రిచర్డ్ ఆస్‌క్రాఫ్ట్ చేరతారని కంపెనీ తెలిపింది. ఎంబీఏ, కెమికల్ ఇంజినీర్ అయిన గనోర్కర్ 1996 నుంచి సన్ ఫార్మాలో వివిధ విభాగాల్లో పని చేశారు. 2019 జూన్ నుంచి సన్ ఫార్మా భారత విభాగానికి గనోర్కర్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయన సారథ్యంలో వ్యాపారం, మార్కెట్ వాటా నిలకడగా పెరిగిందని సంస్థ వివరించింది. స్పెషాలిటీ విభాగాలు, జపాన్.. యూరప్ మార్కెట్లలోకి కూడా సన్ ఫార్మా విస్తరించడంలో గనోర్కర్ కీలక పాత్ర పోషించారని పేర్కొంది.

## ఐపీఓ క్యాలెండర్: 6 సబ్‌స్క్రిప్షన్లు, 5 లిస్టింగ్‌లు




**ఇంటర్నెట్ డెస్క్:** దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో ఆరు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ప్రధాన బోర్డు నుంచి ఒక కంపెనీ, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐదు సంస్థలు రానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఐదు కంపెనీలు వచ్చే వారంలో లిస్ట్ కానున్నాయి. ప్రధాన బోర్డు నుంచి అరిస్‌ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 18న ప్రారంభమైన 20న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.210-222గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.499.60 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. ఎస్ఎంఈ విభాగం నుంచి పాటిల్ ఆటోమేషన్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.69.61 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 58 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.114- 120గా నిర్ణయించారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 16న ప్రారంభమై 18న ముగియనుంది.

## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?

# ఒక్కసారి ఆలోచించండి!

**హైదరాబాద్ :** మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు. ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు.



**నిబంధనల్లో కీలక అంశాలు**

లోన్-టు-వాల్యూ నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది.

**ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీ**

గోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

## హెూమ్‌లోన్ వడ్డీ రేట్లు తగ్గించిన ఎస్‌బీఐ.. తాజా రేట్లు ఇవే!

**ఢిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ గ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో హెూమ్‌లోన్‌లపై వడ్డీని తగ్గించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేట్ రేటులో 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. సవరించిన వడ్డీ రేట్లు జూన్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆర్‌బీఐ ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు ప్రకటించాయి.

ఆధార్ ఫ్రీ డాక్యుమెంట్ల అప్‌లోడ్ గడువు మరోసారి పొడిగింపు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి దిగొచ్చింది. ఈ నేపథ్యంలో రుణ రేట్లను ఎస్‌బీ సవరించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ (ఈబీఆర్) 8.65 శాతం నుంచి 8.15 శాతానికి తగ్గించింది. హెూమ్‌లోన్, ఎంఎస్ఎంఈ, రిజర్వ్ బ్యాంక్ సూచించిన కొన్ని రుణాలకు ఈబీఎల్ఆర్ వర్తిస్తుంది. రుణ గ్రహీత సిబిల్ స్కోరు ఆధారంగా హెూమ్‌లోన్ 7.50 శాతం నుంచి 8.45 శాతం మధ్య లభిస్తాయి. ఇప్పటికే రుణాలు తీసుకున్న వారితో పాటు, కొత్తగా రుణాలు తీసుకునే వారికీ ప్రయోజనం చేకూరనుంది. గృహ రుణాలకు రెపోరేటును అనుసంధానం చేసేందుకు ఈబీఎల్ఆర్ విధానాన్ని 2019 అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ అనుసరిస్తోంది.

స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు కోత

హెూమ్‌లోన్ వడ్డీ రేట్లతో పాటు స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ 'అమృత్ వృష్టి' వడ్డీ రేట్లనూ ఎస్‌బీఐ సవరించింది. ఈ స్కీమ్‌లో ఇది వరకు ఇస్తున్న వడ్డీపై 25 బేసిస్ పాయింట్లను కోత పెట్టింది. ఇకపై 444 రోజుల కాలవ్యవధి కలిగిన ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.60 శాతం వడ్డీ లభిస్తుంది.




జూన్ 15 నుంచి ఈ రేట్లు అమల్లోకి రానున్నాయి. సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం వడ్డీ లభిస్తుంది. ఇతర ఎఫ్‌డీ స్కీమ్‌లపై 3.3 శాతం నుంచి గరిష్ఠంగా 6.7 శాతం వరకు వడ్డీ ఇస్తోంది.

# స్పోర్ట్స్

## ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ..

# తొలిసారి ఐసీసీ ట్రోఫీ విజేతగా అవతరించిన దక్షిణాఫ్రికా!

అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గదను మురిపెంగా గుండెలకు హత్తుకుంది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్(136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా(66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్(21 నాటౌట్)జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ వెర్రిన్నే(7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.





**మర్క్‌రమ్ అద్భుత సెంచరీ**

ఐసీసీ ట్రోఫీని ముద్దాడాలనే దక్షిణాఫ్రికా కల నిజమైంది. లార్డ్స్‌లో తొలి రోజు నుంచి రసవత్తరంగా సాగుతూ.. ఆధిపత్యం చేతులు మారిన్న డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఏళ్లుగా తమను ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను ట్రోఫీని ఒడిసిపట్టింది. కగిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొట్టింది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కగా.. చీలమండ గాయంతో బాధపడుతూనే సారథి తెంబ బవుమా(66) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించింది జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా.

**6 పరుగుల దూరంలో..**

కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు. ఆ కాసేపటికే ట్రిస్టన్ స్టబ్స్(8)ను స్టార్క్ బౌల్డ్ చేసినా మర్క్‌రమ్, డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) ద్వయం కంగారూ పడలేదు. హేజిల్‌వుడ్ ఓవర్లో మిడ్‌వికెట్ దిశగా మర్క్‌రమ్ రెండు ఫోర్లు బాదాడు. అయితే.. చరిత్రాత్మక విజయానికి 6 పరుగులు అవసరం కాగా హేజిల్‌వుడ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయిన మర్క్‌రమ్.. హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కైలీ వెర్రిన్నే(7 నాటౌట్) స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదగా .. బవుమా బృందం 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది.

## న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్.. ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్..!




ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జనవరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

రెండు టెస్టుల సిరీస్ ఇంటర్నెట్ డెస్క్: సుదీర్ఘ ఫార్మాట్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఎంతో ప్రతిష్ఠాత్మకం. అందుకే, విశేష ప్రేక్షకాదరణ ఉండే ఈ ఉత్కంఠ పోరు కు ఆతిథ్యమిచ్చేందుకు బీసీసీఐ కూడా ఆసక్తి చూపిస్తోంది. కానీ, భారత్ ఆశలకు ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగానే వచ్చే మూడు సీజన్లలోనూ డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 2021 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను నిర్వహిస్తున్నారు. 2023-25 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరుగుతోంది. తాజా సీజన్‌తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్ల ఫైనల్ మ్యాచ్‌లను (సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్) ఇంగ్లాండ్‌లోనే నిర్వహించారు. అయితే, భారత్‌లోనూ ఈ ఫార్మాట్‌కు ఆదరణ పెరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే అవకాశం

## ఆఖరి నిమిషంలో తడబాటు.. టీమిండియాకు ఊహించని ఓటమి!



యూరప్ గడ్డపై భారత జట్టుకు మరో ఓటమి. ఇప్పటికే హాకీ ప్రో లీగ్‌లో నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా శనివారం ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. తొలిఅర్ధ భాగంలో 2 గోల్స్‌తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఆఖర్లో పట్టు సడలించింది. ప్రత్యర్థి ఆటగాళ్లు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకున్నారు. దాంతో, ఫార్వర్డ్ ప్లేయర్ అభిషేక్ రెండు గోల్స్‌తో మెరిసినప్పటికీ కంగారూల చేతిలో 2-3తో మ్యాచ్ చేజారింది. హాకీ ప్రో లీగ్‌లో భారత జట్టును వరుస ఓటములు వెంటాడుతున్నాయి. నెదర్లాండ్స్ చేతిలో రెండుసార్లు, అర్జెంటీనాతో ఒక మ్యాచ్‌లో పరాజయం పాలైన టీమిండియా శనివారం కూడా విజయాన్ని అందుకోలేకపోయింది. తొలి అర్ధ భాగంలోనే ఫార్వర్డ్ అభిషేక్ 8వ నిమిషంలో, 35వ నిమిషంలో గోల్ చేయడంతో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. దాంతో, విజయం కాయం అనిపించింది. కానీ, ఆ తర్వాత పుంజుకున్న ఆసీస్ నాథన్ ఎఫ్రామ్స్ 42వ నిమిషంలో గోల్‌తో ఖాతా తెరిచింది. అనంతరం 56వ నిమిషంలో జోయెల్ రింటాలా, 60వ నిమిషంలో టామ్ క్రెయిగ్ పెనాల్టీ కార్నర్లను గోల్ పోస్ట్‌లోకి పంపారు. దాంతో, 2-3తో టీమిండియాకు ఊహించని ఓటమి ఎదురైంది. అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో భారత డ్రాగ్ ఫ్లికర్ జుగ్‌రాజ్ ఆఖరి నిమిషంలో గోల్ చేసినా హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు విజయం దక్కలేదు. కానీ, ఈసారి ఆసీస్ ఆటగాళ్లు చివరి నిమిషంలో వరుస గోల్స్ చేసి జట్టును గెలిపించడంతో భారత బృందం, అభిమానులకు షాక్‌లో ఉండిపోయారు.



## కెన్యా అడవుల్లో విధ్వంసం సృష్టించబోతున్న మహేష్ బాబు.. లభించిన అనుమతులు

సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ రాజమౌళి కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం కోసం మహేష్ బాబు అభిమానులే కాదు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఎస్ఎస్ఎంబీ 29 ప్రారంభమైన నాటి నుంచి ఈ సినిమా కథేంటీ? నటీనటులు ఎవరు ? టెక్నీషియన్స్ ఎవరు ? బడ్జెట్ ఎంత, షూటింగ్ లొకేషన్స్ ఏంటి అంటూ మహేశ్ అభిమానులు తెగ చర్చించుకుంటున్నారు. అయితే ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో మూడో షెడ్యూల్ జరుపుకోనుంది. జూలై రెండో వారం నుంచి ఈ షెడ్యూల్ కెన్యాలో ప్రారంభంకానున్నట్లు సమాచారం. కెన్యా షెడ్యూల్‌లో రాజమౌళి భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఛేజ్ సీక్వెన్స్‌లు చిత్రీకరించనున్నట్టు టాక్ నడుస్తుంది. కెన్యాలోని అటవీ ప్రాంతంలో నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుందట.. ఈ షెడ్యూల్ కోసం రాజమౌళి, మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇతర చిత్ర యూనిట్ మొత్తం కెన్యాకు త్వరలో పయనం కానున్నారు. ఇప్పటికే కెన్యాలో చిత్ర షూటింగ్‌కి అనుమతి లభించినట్టు చెబుతున్నారు. కెన్యా లోని ప్రఖ్యాత అంబోసెలి నేషనల్ పార్క్ లో కూడా రాజమౌళి కొన్ని కీలక సన్నివేశాలని తెరకెక్కించనున్నారని అంటున్నారు. ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు లుక్ సరికొత్తగా కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఎస్ఎస్ఎంబీ 29 ఫోటోలు, సీన్స్, క్లిప్స్ ఎక్కడా లీక్ కాకుండా రాజమౌళి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు రాజమౌళి. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం, విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తున్నారు. 1000 కోట్ల బడ్జెట్ లో కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2027లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు రాజమౌళి.





## ఆకట్టుకుంటున్న 'కన్నప్ప' ట్రైలర్.. మీరు చూశారా?

మంచు విష్ణు హీరోగా నటిస్తూ, భారీ బడ్జెట్‌తో తీసిన సినిమా 'కన్నప్ప'. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్ హీరోలు ఇందులో అతిథి పాత్రలు చేశారు. మోహన్ బాబు, కాజల్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. జూన్ 27న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్ర ఈవెంట్ తాజాగా కొచ్చిలో నిర్వహించారు. అక్కడే మోహన్ లాల్ చేతుల మీదుగా ఇప్పుడు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. ప్రభాస్ స్క్రీన్ పెజెన్స్ కూడా అభిమానులకు నచ్చేలా ఉంది. గతంలో వచ్చిన కంటెంట్‌పై వచ్చింది. ట్రైలర్‌ని మాత్రం ట్రోలింగ్‌కి స్కోప్ లేకుండా బాగానే కట్ చేశారు. అలానే స్టోరీ ఏంటనేది కూడా చూచాయిగా చెప్పేశారు కూడా. సినిమా ఎలా ఉండబోతుందనేది కూడా ట్రైలర్‌తో శాంపిల్ చూపించేశారు. ఓ గూడెంలో నివసించే తిన్నడు (మంచు విష్ణు).. చిన్నప్పటి నుంచి దేవుడిని పెద్దగా నమ్మడు. పెద్దయిన తర్వాత కొన్ని సంఘటనల వల్ల గూడెం నుంచి ఇతడిని వెలివేస్తారు. అదే టైంలో నెమలి (ప్రీతి ముకుందన్?)తో ప్రేమలో పడతాడు. తర్వాత శివుడు(అక్షయ్ కుమార్), రుద్ర(ప్రభాస్)ని భూమ్మీదకు పంపిస్తాడు. రుద్ర వల్ల తిన్నడు.. అతిపెద్ద శివభక్తుడు ఎలా అయ్యాడు? ఈ మొత్తం కథలో వాయు లింగం సంగతేంటి అనేదే స్టోరీలా అనిపిస్తుంది.

## మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్

%ఖబఎవతీఖ ్రతీఖఅశ్రీవతీ% ఎ టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com